Visakha Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 93939 49345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

J.H.Kumar
HANUMAN Digitals
97043 78777,96421 56560
hanumandigitalsvizag@gmail.com
#48-7-46, First Floor, Flower Market,
Srinagar, Ramatalkies Down, VSP - 16
One Stop Solution for your Printing needs....

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 145 విశాఖపట్నం, 17 మార్చి 2024 ఆదివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## 7 దశల్లో లోక్ సభ ఎన్నికలు

### ఏపీలో మే 13న పోలింగ్- జూన్ 4 ఫలితాలు




దేశవ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం ఇవాళ విడుదల చేసింది. ఢిల్లీలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో సీఈసీ రాజీవ్ కుమార్ ఎన్నికల కమిషనర్లతో కలిసి ఈ షెడ్యూల్‌ను విడుదల చేశారు.

ఇందులో లోక్ సభ ఎన్నికలతో పాటు ఆంధ్రప్రదేశ్, ఒడిశా, సిక్కిం అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్స్‌ను కూడా విడుదల చేస్తున్నారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటనతో దేశవ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చేసింది. బీహార్, గుజరాత్, రాజస్తాన్, కర్నాటక, తమిళనాడు, తెలంగాణ వంటి రాష్టాల్లో 26 స్థానాల్లో ఉప ఎన్నికలకూ షెడ్యూల్ ప్రకటించారు.

**ఏపీలో మే 13న ఎన్నికలు, జూన్ 4న ఫలితాలు**

ఏపీ, ఒడిషా, సిక్కిం, అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో ఎన్నికల షెడ్యూల్ ను సీఈసీ ప్రకటించారు. ఈ నాలుగు రాష్ట్రాల్లో లోక్ సభ ఎన్నికలతో పాటు అసెంబ్లీలకూ ఎన్నికలు జరుగుతాయన్నారు. ఏపీలో ఏప్రిల్ 18న నోటిఫికేషన్, మే 13న ఎన్నికలు నిర్వహిస్తామన్నారు. జూన్ 4న కౌంటింగ్ ఉంటుందన్నారు. అరుణాచల్ నోటిఫికే షన్ మార్చి 20న విడుదల చేస్తామని, ఏప్రిల్ 19న ఎన్నికలు ఉంటాయన్నారు. సిక్కింలో మార్చి 20న నోటిఫికేషన్, 19 ఏప్రిల్ న పోలింగ్ ఉంటుందన్నారు. ఒడిశాలో తొలి దశ మే 13న ఉంటుందని, మే 26న రెండో దశ ఉంటుందన్నారు.

**ఏడు దశల్లో లోక్ సభ ఎన్నికలు**

ఈసారి లోక్ సభ ఎన్నికలను మొత్తం ఏడు దశల్లో నిర్వహించనున్నట్లు సీఈసీ రాజీవ్ కుమార్ తెలిపారు. తొలిదశ ఎన్నికల పోలింగ్ ఏప్రిల్ 19న 21 రాష్ట్రాల్లో ఉంటుందని తెలిపారు. ఏప్రిల్ 26న రెండో దశ పోలింగ్ ఉంటుందన్నారు. మూడో దశ పోలింగ్ లో మే 7న పోలింగ్ ఉంటుందన్నారు. మే 13న నాలుగో దశ పోలింగ్ ఉంటుందన్నారు. ఐదో దశ పోలింగ్ మే 20న, ఆరో దశ పోలింగ్ మే 25న నిర్వహిస్తారు. ఏడో దశ పోలింగ్ జూన్ 1న నిర్వహించనున్నారు. జూన్ 4న దేశవ్యాప్తంగా ఎన్నికల కౌంటింగ్ నిర్వహించి ఫలితాలు ప్రకటిస్తారు.

**జూన్ 16 కల్లా ఎన్నికల ప్రక్రియ పూర్తి**

ప్రస్తుత లోక్ సభ పదవీకాలం జూన్ 16తో ముగియనుందని, కాబట్టి జూన్ 16 కల్లా ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయనున్నట్లు సీఈసీ రాజీవ్ కుమార్ ప్రకటించారు. ఈసారి ఎన్నికలకు 55 లక్షల ఈవీఎంలను వాడుతున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియలో కోటీ 50 లక్షల మంది సిబ్బంది పాల్గొంటారన్నారు. ఈసారి కోటీ 82 లక్షల మంది కొత్త ఓటర్లు నమోదైనట్లు తెలిపారు.

**97 కోట్ల ఓటర్లు, 10.5 లక్షల పోలింగ్ కేంద్రాలు**

దేశవ్యాప్తంగా 10 లక్షల 50 వేల పోలింగ్ కేంద్రాల్లో ఈసారి ఎన్నికలు జరుగుతాయని సీఈసీ రాజీవ్ కుమార్ తెలిపారు. ఈసారి మొత్తం 97 కోట్ల ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోబోతున్నారని, ఇందులో 50 కోట్ల మంది పురుషులు, 47 కోట్ల మంది మహిళలు ఉన్నారన్నారు. అలాగే 1.8 కోట్ల మంది తొలిసారి ఓటర్లు ఉన్నారన్నారు. నామినేషన్ల ప్రక్రియ ముగిసేలోపు వృద్ధులు, దివ్యాంగులకు ఇంటి వద్దే ఓటు హక్కు కల్పించేందుకు కూడా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. 85 ఏళ్లు పైబడిన వారికి, 40 శాతం పైగా అంగవైకల్యం కలిగిన వారికి ఇంటి వద్దే ఓటు హక్కు కల్పిస్తామన్నారు.

**హింసాత్మక ఘటనలపై కఠిన చర్యలు**

ఈసారి ఎన్నికల్లో హింసను అరికట్టేందుకు ఈసీ కఠినంగా వ్యవహరిస్తుందని సీఈసీ తెలిపారు. ప్రతీ జిల్లాల్లో ఓ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి హింసను అరికట్టేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఇందులో హింసపై ఫిర్యాదుల స్వీకరణకు ఐదు విధానాల్లో ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. నాన్ బెయిలబులు వారెంట్లు కలిగిన వారు, హిస్టరీ షీటర్లపై గట్టి నిఘా పెట్టాలని ఆదేశించామన్నారు. వీరి రాకపోకల్ని గమనించేందుకు చెక్ పోస్టుల్ని పటిష్టం చేస్తున్నామన్నారు. జిల్లా స్థాయి అధికారులు వీటిని పర్యవేక్షిస్తామన్నారు. వాలంటీర్లు, కాంట్రాక్టు ఉద్యోగుల్ని ఎన్నికల్లో వాడకూడదన్నారు.

**ధన ప్రభావంపై ఏజెన్సీల నిఘా**

ఈసారి ఎన్నికల్లో రాజకీయ

(మిగతా 2లో)

## ఏయూను సందర్శించిన ఐసిసిఆర్ జోనల్ డైరెక్టర్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని ఇండియన్ కౌన్సిల్ ఫర్ కల్చరల్ రిలేషన్స్ జోనల్ డైరెక్టర్ ప్రదీప్ కుమార్ శనివారం ఉదయం సందర్శించారు. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో కార్యాలయంలో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ ఏయూ అందిస్తున్న సహకారం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అత్యధిక శాతం మంది విదేశీ విద్యా ర్థులు ఏయూలో చదువు కోవడానికి ఆసక్తి చూపుతు న్నారని తెలిపారు. ఏయూలో కల్పిస్తున్న వసతులు, బోధన తదితర అంశాలను వారిని ఆకట్టుకుంటున్నాయన్నారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ విదేశీ విద్యార్థుల సంఖ్యను 2 వేలకు పెంచడం లక్ష్యంగా మౌలిక సదుపాయాలు కల్పన చేస్తున్నామన్నారు. విద్యార్థులకు ఎటువంటి సమస్యలు రాకుండా, లేకుండా తమ యంత్రాంగం, అధికారులు నిరంతర వారికి అందుబాటులో ఉంటూ

(మిగతా 2లో)

## ఈసారి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న జై భారత్ నేషనల్ పార్టీ చీఫ్ లక్ష్మీనారాయణ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** గత ఎన్నికల్లో జనసేన అభ్యర్థిగా విశాఖ పార్లమెంటు స్థానం నుంచి పోటీ చేసిన సీబీఐ మాజీ జేడీ వీవీ లక్ష్మీనారాయణ ఈసారి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నారు. జనసేనకు రాజీనామా చేశాక కొంతకాలం రాష్ట్రవ్యాప్త పర్యటనలు చేసిన లక్ష్మీనారాయణ ఆ తర్వాత సొంతంగా జై భారత్ నేషనల్ పార్టీ స్థాపించారు. ఈసారి ఎన్నికల్లో తాను విశాఖ నార్త్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్నానని లక్ష్మీనారాయణ వెల్లడించారు.

విశాఖ ఎంవీపీ కాలనీలో తమ పార్టీ ఉత్తరాంధ్ర

(మిగతా 2లో)

## రూ. 227.40 లక్షల వ్యయంతో ఎల్ఈడీ గ్లో గార్డెన్ పనులకు శంఖుస్థాపన



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** డాక్టర్ వైఎస్సార్ సెంట్రల్ పార్క్ నందు వీఎంఆర్‌డీఏ చే 227.40 లక్షల వ్యయంతో నూతనంగా దేశంలోనే నాలుగవది ఆంధ్రప్రదేశ్‌లో రెండవది అయిన ఎల్ఈడీ గ్లో గార్డెన్ పనులకు శంఖుస్థాపన చేసిన తదుపరి సంస్థ ఛైర్పర్సన్ సనపల చంద్ర మౌళి మాట్లాడుతూ గ్లో గార్డెన్ పార్క్ ఏర్పాటు విశాఖకే తలమానికమని ఇందులో ఏర్పాటు చేసే వివిధ పక్షుల, జంతువుల ఎల్ఈడీ కళాకృతులు చూపరులను అమితంగా ఆకట్టుకుంటాయి అన్ అన్నారు. ఈ కార్యక్రమంలో విప్ మరియు శాసన మండలి సభ్యులు శ్రీమతి వరుదు కల్యాణి గారు కార్పొరేటర్ బిపిన్ జైన్, జాయింట్ కమీషనర్ రవీంద్ర, కార్యదర్శి కీర్తి, సీఈ భవానీ శంకర్, ఎస్ఈ బలరామ రాజు, రేంజర్ శ్యామల, కార్యనిర్వహక ఇంజినీర్ లు ఎస్‌వివిఎస్ఎన్ రాజు, బొట్టా శ్రీనివాస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 18 నుంచి 30 వరకు పదో తరగతి పరీక్షలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ ఆంధ్రప్రదేశ్ పరీక్షల షెడ్యూల్ ప్రకారం మార్చి 18 నుంచి 30వ తేదీ వరకు పదో తరగతి పరీక్షలు జరగనున్నాయని, ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు ప్రతి రోజూ ఒక పేపర్ ఉంటుందని జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లిఖార్జున పేర్కొన్నారు. ఎస్.ఎస్.సి. 2024 పరీక్షలకు విశాఖపట్నం జిల్లా నుంచి 31,379 మంది విద్యార్థులు హాజరవుతున్నారని, వారిలో 28,367 మంది రెగ్యులర్ వారు కాగా, 3,012 మంది ప్రైవేట్ విద్యార్థులు ఉన్నారని వివరించారు. రెగ్యులర్ విద్యార్థుల్లో 14,972 మంది బాలురు, 13,395 మంది బాలికలు హాజరవుతున్నారని పేర్కొన్నారు. ఈ మేరకు జిల్లాలో పటిష్ట ఏర్పాట్లు చేశామని తెలిపారు. కలెక్టరేట్ వీసీ హాలులో శనివారం మధ్యాహ్నం స్కూల్ ఎడ్యుకేషన్ ఆర్.జె.డి., డీఈవోలతో కలిసి జిల్లా కలెక్టర్ విలేకరుల సమావేశం నిర్వహించారు. పదో తరగతి పరీక్షల షెడ్యూల్, ఇతర ఏర్పాట్ల గురించి వివరించారు.

పరీక్షల నిర్వహణ కోసం 138 పరీక్షా కేంద్రాలను గుర్తించామని వాటిలో 48 'ఎ' కేటగిరీ కేంద్రాలు, 81 'బి' కేటగిరీ కేంద్రాలు, 09 'సి'కేటగిరీ కేంద్రాలు ఉన్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. స్టోరేజీ కోసం 33 పోలీస్ స్టేషన్ పాయింట్లను గుర్తించామని చెప్పారు. 14 రూట్లు ఏర్పాటు చేశామని, ఐదుగుఉరు ఫ్లయింగ్ స్క్వాడ్లను నియమించామని వెల్లడించారు. జిల్లాలో ఎటువంటి సమస్యాత్మక కేంద్రాలూ లేవని స్పష్టం చేశారు. 138 పరీక్షా కేంద్రాలకు 138 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 138 డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు, 1,258 మంది ఇన్విజిలేటర్లను నియమించామని వివరించారు. ప్రతీ కేంద్రంలోనూ అన్ని రకాల మౌలిక వసతులు కల్పించామని, తాగునీటి సదుపాయం కూడా కల్పించామని పేర్కొన్నారు.

ఫిర్యాదుల పరిష్కారం, సహాయం లేదా సమాచారం కోసం ప్రత్యేక బృందాలను అందుబాటులో ఉంచామని తెలిపారు. 9248818959, 7780453490లను సంప్రదించవచ్చని సూచించారు.

138 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసిన అన్ని ప్రాంతాల్లో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని స్పష్టం చేశారు. ప్రథమ చికిత్స కోసం సిబ్బందిని నియమించామని, ఓఆర్ఎస్ సాచెట్లు అందుబాటులో ఉంచామని వివరించారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద పోలీసు బందోబస్తు ఉంటుందని పేర్కొన్నారు.

పదో తరగతి పరీక్షలు రాసే విద్యార్థులందరికీ హాల్ టికెట్ ఆధారంగా ఏపీఎస్ఆర్టీసీ బస్సుల్లో ఉచిత రవాణా సౌకర్యం కల్పించామని పేర్కొన్నారు.

పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకురాదని, అనుమతించరాదని స్పష్టం చేశారు.

లీక్లను

(మిగతా 2లో)

## విశాఖ నగరంలో యాదవులకు మొండిచేయి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ నగరంలో మెజారిటీ కులస్తులైన యాదవులకు అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మొండి చేయిచూపింది. యాదవులకే ప్రాధాన్యత అని పదే పదే చెప్పిన బయట ప్రాంతానికి చెందిన రెడ్లు విజయసాయి రెడ్డి, వైవీసుబ్బారెడ్డి ముఖ్యమంత్రి జగన్మోహన రెడ్డితో కుమ్మక్కై యాదవులకు విశాఖలో ఏ సీటు లేకుండా ద్రోహం చేశారు. గత రెండు ఎన్నికలలో విశాఖ తూర్పు నియోజక వర్గాన్ని వైఎస్సార్ కాంగ్రెస్ యాదవులక కేటాయిస్తూ వచ్చింది. ఆ రెండు ఎన్నికలలో తెలుగుదేశం గాజువాకను యాదవులకు కేటాయించింది. ఆ ఎన్నికలలో కూడా ఈ రెండు ప్రధాన పార్టీల సమాజిక సమీకరణలు ఇలాగే వుంటాయని భావించారు. నాలుగు నెలల క్రితం వరకూ యాదవ వర్గానికి చెందిన అక్కరమాని విజయనిర్మల వైఎస్సార్ కాంగ్రెస్ విశాఖ తూర్పు నియోజక వర్గ సమన్వయకర్తగా వున్నారు. ఆమె స్థానంలో కమ్మ సామాజిక వర్గానికి చెందిన విశాఖ ఎంపీ ఎం వీ వీ సత్యనారాయణను తీసుకురావడంతో గాజువాకలో రామ చంద్రరావుకు అవకాశం కల్పించారు. ఇప్పుడు ఆయనను కూడా తీసేయడంతో యాదవులకు అధికార పార్టీ వైకాపా తీరని ద్రోహం చేసింది.

విశాఖ నగరంలోని తూర్పు, పశ్చిమ, ఉత్తర, దక్షిణ, గాజువాక, భీమిలి నియోజక వర్గాలు యాదవులకు అనుకూలమైనవి. విశాఖకు చెందిన ఈసారపు వాసుదేవరావు, పల్లా సింహాచలం, రాజాన రమణి, పిన్నింటి వరలక్ష్మి, పల్లా శ్రీనివాస్‌లు శాసన సభ్యులుగా ఎన్నికయ్యారు. రాజానా రమణి మేయర్‌గా కూడా చేశారు. అక్కరమాని విజయనిర్మల వుడా ఛైర్ పర్సన్‌గా పనిచేశారు. ప్రస్తుత మేయర్ హరి వెంటక కుమారి యాదవ కులస్తురాలే. యాదవులు మెజారిటీ వున్న విశాఖలో ఒక్క ఎం ఎల్ ఏ సీటును యాదవులకు కేటాయించకపోవడం నిజంగా బాధాకరం. విశాఖలోని యాదవులే గాక ఉత్తరాంధ్ర యాదవులంతా ఏకమై వైఎస్సార్ కాంగ్రెస్‌ను ఓడించాలి. ఉమ్మడి విశాఖ జిల్లాలో జన సేనకు వచ్చిన నాలుగు సీట్లలో ఒకటి యాదవులకు కటాయించింది. తెలుగు దేశం పార్టీ కూడా విశాఖ పార్లమెంటు పరిధిలో ఒక సీటు యాదవులకు కేటాయించింది. వైఎస్సార్ కాంగ్రెస్ మాత్రమే యాదవులకు ద్రోహం చేసింది. దీనికి

(మిగతా 2లో)

## కల్వకుంట్ల కవిత అరెస్టులో కోర్టు సంచలన ఆదేశాలు



దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఢిల్లీ మద్యం పాలసీ కుంభకోణం కేసులో అరెస్ట్ అయిన భారత్ రాష్ట్ర సమితి శాసన మండలి సభ్యురాలు కల్వకుంట్ల కవిత మరింత చిక్కుల్లో పడ్డారు. ఈ కేసుపై విచారణ జరుపుతోన్న ఢిల్లీలోని రోస్ అవెన్యూ న్యాయస్థానం సంచలన ఆదేశాలను జారీ చేసింది.

**అప్పటి వరకు రిమాండ్**

కవితకు రిమాండ్ విధించింది. ఆమెను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారుల కస్టడీకి తరలించింది. ఈ నెల 23వ తేదీ వరకు ఈడీ అధికారుల కస్టడీలో ఉండాలని ఆదేశించింది. కోర్టు ఆదేశాల మేరకు ఈడీ అధికారులు ఆమెను కస్టడీలోకి తీసుకున్నారు. ఢిల్లీ మద్యం పాలసీ కుంభకోణంలో మరింత లోతుగా విచారణ చేపట్టనున్నారు.

**పీఏ స్టేట్‌మెంట్**

ఈ కేసులో శుక్రవారం కవిత అరెస్టయిన విషయం తెలిసిందే. తొలుత ఆమె నివాసంపై ఈడీ అధికారులు దాడులకు దిగారు. విస్తృత సోదాలను చేపట్టారు. అయిదు గంటలకు పైగా ఈ తనిఖీలు కొనసాగాయి. ఆమె మాజీ పీఏ అశోక్ కౌశిక్ స్టేట్‌మెంట్ కీలకంగా మారింది. ఆయన ఇచ్చిన స్టేట్‌మెంట్‌లోని అంశాలపై కవిత ఇచ్చిన సమాధానాలు సంతృప్తికరంగా లేకపోవడంతో అరెస్టు చేసినట్లు తెలుస్తోంది.

**10 రోజుల కస్టడీ..**

అనంతరం ఆమెను ఢిల్లీకి తరలించారు. ఈ మధ్యాహ్నం రోస్ అవెన్యూ న్యాయస్థానం ముందు ప్రవేశపెట్టారు. కవితను విచారించడానికి 10 రోజుల కస్టడీ కావాలని ఈడీ అధికారులు న్యాయస్థానానికి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీ మద్యం పాలసీ కుంభకోణంలో పెద్ద ఎత్తున మనీ లాండరింగ్ చోటు చేసుకుందని, దీనిపై లోతుగా విచారణ చేపట్టాల్సి ఉందని కోరారు.

**కోర్టు దృష్టికి కేసు పురోగతి**

ఇప్పటివరకు చోటు చేసుకున్న పురోగతినీ వివరించారు. ఆమ్ ఆద్మీ పార్టీ సీనియర్ నేత, ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా, మాజీ మంత్రి సత్యేంద్ర జైన్, ఎంపీ సంజయ్ సింగ్

(మిగతా 2లో)

## (మొదటి పేజీ తరువాయిలు)

### 7 దశల్లో లోక్ సభ ఎన్నికలు

పార్టీలు, అభ్యర్థులు అక్రమంగా ధన ప్రభావం చూపకుండా ఉండేందుకు గట్టి చర్యలు తీసుకుంటున్నట్లు సీఈసీ తెలిపారు. ప్రతీ రాష్ట్రంలో భారీగా చెక్ పోస్టుల ఏర్పాటుతో పాటు దర్యాప్తు సంస్థలైన సీబీఐ, ఈడీ, ఐటీ, పోలీసులను ఇందుకు వినియోగిస్తున్నట్లు తెలిపారు. రైల్వేల్లో జీఆర్పీఎఫ్ ను కూడా మోహరిస్తామన్నారు. అలాగే ఎన్నికల్లో తప్పుడు సమాచారం వ్యాప్తిని అరికట్టేందుకు కూడా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇందుకోసం సోషల్ మీడియాతో పాటు అన్ని మాధ్యమాలపై నిఘా పెడుతున్నట్లు తెలిపారు. పిల్లల్ని ఎన్నికల ప్రచారానికి దూరంగా ఉంచాలన్నారు. 2100 ఎన్నికల పరిశీలకుల్ని నియమిస్తున్నట్లు సీఈసీ వెల్లడించారు.

### ఏయూను సందర్శించిన ఐసిసిఆర్ జోనల్ డైరెక్టర్

సేవలు అందిస్తున్నారన్నారు. వారికోసం నూతన హాస్టల్స్‌ని సైతం అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. ఏయూకు పెద్దసంఖ్యలో విదేశీ విద్యార్థులను పంపే ప్రక్రియలో సహకారం అందిస్తున్న ఐసిసిఆర్‌కి కృతజ్ఞతలు తెలిపారు. ఏయూ నాక్ స్కోరింగ్‌లో 3.74 సిజిపిఏ సాధించి దేశంలోనే అత్యుత్తమ రెండు వర్సిటీలలో ఒకటిగా నిలచిందన్నారు. ఈ ర్యాంకింగ్ రానున్న ఏడు సంవత్సరాలకు కొనసాగుతుందన్నారు. ఇది వర్సిటీకి మరింత ఎక్కువ మంది విదేశీ విద్యార్థులు రావడానికి దోహదపడుతుందన్నారు. ఈ సందర్భంగా ఏయూ తరపున ప్రదీప్ కుమార్‌ని సత్కరించారు. కార్యక్రమంలో ఏయూ అంతర్జాతీయ విద్యార్థి వ్యవహారాల డీన్ ఆచార్య ఇ.ఎన్ ధనుంజయ రావు, అసోసియేట్ డీన్ ఆచార్య ఈశ్వర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### ఈసారి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న జై భారత్ నేషనల్ పార్టీ చీఫ్ లక్ష్మీనారాయణ

కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏపీలో తృతీయ ప్రత్యామ్నాయం కోసమే యునైటెడ్ ఫ్రంట్ ఏర్పాటు చేశామని చెప్పారు. ఇటీవల జై భారత్ పార్టీ సహా 8 పార్టీలతో యునైటెడ్ ఫ్రంట్ ఏర్పాటైంది. ఈ కూటమికి తాను కన్వీనర్‌గా వ్యవహరిస్తున్నానని తెలిపారు.

జై భారత్ పార్టీకి ఎన్నికల సంఘం 'టార్చ్ లైట్' గుర్తును కేటాయించడం తెలిసిందే.

### మార్చి 18 నుంచి 30 వరకు పదో తరగతి పరీక్షలు

నిరోధించడానికి, అక్రమాలను ట్రాక్ చేయడానికి పరీక్ష ప్రశ్న పత్రాలపై ప్రత్యేకమైన క్యూఆర్ ఉంటుందని తెలిపారు.

**ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్స్- 2024 పరీక్షలు**

ఏపీ ఓపెన్ స్కూల్ సొసైటీ, 2024 పరీక్ష షెడ్యూల్ ప్రకారం మార్చి 18 నుంచి 27వ తేదీ వరకు 10వ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్నం 02.30 నుంచి సాయంత్రం 05.30 గంటల వరకు ప్రతి రోజూ ఒక పేపర్ ఉంటుందని కలెక్టర్ వివరించారు. ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు మార్చి 30వ తేదీ నుంచి ఏప్రిల్ 03వ తేదీ వరకు జరుగుతాయని పేర్కొన్నారు. జిల్లాలో పదో తరగతి, ఇంటర్ కలిపి 2,201 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని తెలిపారు. చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు, ఇన్విజిలేటర్లను నియమించామని, ఇతర ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు.

విలేకరుల సమావేశంలో స్కూల్ ఎడ్యుకేషన్ ఆర్.జె.డి. విజయ భాస్కర్, డీఈవో ఎల్. చంద్రకళ పాల్గొన్నారు.

### విశాఖ నగరంలో యాదవులకు మొండిచేయి

యాదవులంతా వైకాపా కు ఓటు ద్వారా బుద్ధిచెప్పాలి.ఈ సమావేశంలో టీడీపీ పార్లమెంట్ ఉపాధ్యక్షుడు బొట్టా వెంకట రమణ, బీజేపీ జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ గంకల కవిత, బీజేపీ పార్లిమెంట్ ఉపాధ్యక్షుడు గంకల అప్పారావు, మాజీ కార్పొరేటర్ బుద్ధల అనురాధ పాల్గొన్నారు.

### కల్వకుంట్ల కవిత అరెస్టులో కోర్టు సంచలన ఆదేశాలు

విచారణను ఎదుర్కొంటోన్న విషయం తెలిసిందే. వారంతా ప్రస్తుతం జైలులో ఉంటూ విచారణను ఎదుర్కొంటోన్నారు. మరికొందరు ఇతర పార్టీల నాయకులు కూడా అరెస్ట్ అయ్యారు.

**23వ తేదీ వరకు**

దీనిపై వాదోపవాదాలను ఆలకించిన అనంతరం న్యాయమూర్తులు కవితను ఈ నెల 23వ తేదీ వరకు కస్టడీ రిమాండ్‌కు తరలించాలని ఆదేశించారు. నిజానికి - ఈడీ అధికారులు 10 రోజుల పాటు కస్టడీ కోరగా దీన్ని న్యాయమూర్తులు తిరస్కరించారు. వారం రోజులకు మాత్రమే అనుమతి ఇచ్చారు.

## పది పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

నక్కపల్లి, (విశాఖ సమాచారమ్): పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలం లో సోమవారం నుండి నక్కపల్లి బాలురు,గురుకుల పాఠశాల, గురు స్కూల్, గొడిచర్ల, వేంపాడు హైస్కూలు కేంద్రంగానిర్వహిస్తున్న పదవతరగతి పబ్లిక్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు స్థానిక మండల విద్యాశాఖాధికారి కె.నరేష్ తెలిపారు. మొత్తం మండలంలో 1426 మంది 5 సెంటర్లలో పరీక్షలు రాయనున్నారని ఆయన అన్నారు. ఈనెల 18 నుండి నెలాఖరు వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. ప్రతీరోజు ఉదయం గం 09-30 నుండి మద్యాహ్నం 12-45 వరకు పరీక్షలు ఉంటాయని ఇన్విజిలేటర్లు పరీక్షా సమయానికి గంటముందు కేంద్రానికి చేరుకోవాల న్నారు విద్యార్థులు, ఇన్విజిలేటర్లు వద్ద ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు,సెల్ ఫోన్లు ఉండరాదన్నారు త్రాగునీరు, వైద్యం, విద్యుత్ సదుపాయాలు కల్పించామన్నారు ఎటువంటి మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడకుండా కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. పరీక్షాకేంద్రాలలో 144 సెక్షన్ అమలు చేస్తున్నామన్నారు. శనివారం స్థానిక గురు పాఠశాలతో పాటు మరి కొన్ని కేంద్రాలను నరేష్ పరిశీలించారు.

**పంచాంగం**

ఆదివారం 17-03-2024
శోభకృత్ నామ సంవత్సరము
ఉత్తరాయణం ,శిశిర ఋతువు
ఫాల్గుణమాసం

| | |
|---|---|
| తిథి | : శు. అష్టమి రా. 02.13 |
| నక్షత్రం | : మృగశిర రా. 09.08 |
| వర్జ్యం | : ప. 05.43 ల 07.01 |

విశాఖ సమాచారమ్
ప్రతులకు, ప్రకటనలకు
సెల్: 9393949345,
8247526179

## రాజ్యాంగం అమలు జరిగితేనే మనుగడు సాగించగలం



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మనుధర్మ శాస్త్రానికి వ్యతిరేకంగా అందరికీ సమాన హక్కులను కల్పించిన రాజ్యాంగం అమలు జరిగితేనే మనుగడ సాగించగలమని, యూపీఎస్సీ పూర్వ సభ్యులు, ఆల్ ఇండియా ప్రోగ్రెస్ ఫోరం జాతీయ అధ్యక్షులు ఆచార్య కేఎస్. చలం అన్నారు. దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో శనివారం ఉదయం రామా టాకీస్ సమీపంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన్లో 'మనువాదం-దళితులు-రాజ్యాంగం అంశంపై జరిగిన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. యూదులకు ఆర్యులకు దగ్గర సంబంధం ఉందన్నారు. 14 మంది మనువాదులు రాసిన మను గ్రంథాలు ఉన్నాయని తెలిపారు. ఆర్యులు సుమేరియా, సిరియా ప్రాంతాల నుండి భారత్‌ను ఆక్రమించేందుకు వలస వచ్చారన్నారు. భూమిపై ఉన్న సమస్తం బ్రాహ్మణులదే అని, వారికి అనుకూలంగానే మనుధర్మంలో ఉందన్నారు. అలాగే 2,690 శ్లోకాలు మనుధర్మంలో ఉన్నాయని ఇవి వేదాల నుండి తీసుకొని రాశారని తెలిపారు. బౌద్ధాన్ని ఈ దేశం నుండి తరిమేటప్పుడు, మనుధర్మాలను కూడా ఆయా దేశంలో ప్రచారం చేశారని, అందుకనే ఇండోనేషియా, నేపాల్, శ్రీలంక దేశాల్లో మనుధర్మం ఆనవాళ్లు కనిపిస్తాయన్నారు. వర్ణవివక్ష కులాలను ఏర్పాటు చేసింది మనుధర్మం అన్నారు. బ్రిటిష్ వారి పరిపాలనలో కూడా మనుధర్మం ఉందని, శివాజీకి పట్టాభిషేకం చేసినప్పుడు శూద్రుడని, బ్రాహ్మణుడు కాలి వేలితో అతనికి బొట్టు పెట్టారని గుర్తు చేశారు. కులాలకు కారణం మను ధర్మశాస్త్రమే అన్నారు. చట్టం ముందు అందరూ సమానమే అని రాజ్యాంగంలో ఉందని, దీన్ని బిజెపి ప్రభుత్వం మార్చాలని చూస్తుందని విమర్శించారు. అందుచేతనే నేడు మను ధర్మాన్ని తగలబెట్టి రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ప్రధాన వక్త సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జేవి సత్యనారాయణమూర్తి ప్రసంగిస్తూ బిజెపి ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మార్చేస్తారని హెచ్చరించారు.

బిజెపి పాలకులు నేడు మనువాదాన్ని దేశంలో అమలు చేస్తున్నారని, అందుకు ఉదాహరణ పార్లమెంట్ భవనం ప్రారంభోత్సవానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్మును పిలవకపోవడమే కారణమన్నారు.

పురుషాధిక్య సమాజంలో మహిళలు అణిచివేతకు గురవుతున్నారని, అది మన ధర్మం ప్రకారం అలా చేస్తున్నారన్నారు. సనాతన ధర్మం పేరుతో గతంలో సతీసహగమనం, వర్ణ వ్యవస్థ, దేవదాసి జోగినిల వ్యవస్థ నడిచాయని గుర్తు చేశారు. దేశంలోని మెజార్టీ ప్రజలైన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు 80 శాతం ఉన్నారని, వారిని పట్టించుకోకుండా బ్రాహ్మణ మనుధర్మాన్ని అమలు చేస్తున్నారని విమర్శించారు. దేవదాసి వ్యవస్థ మంచిదని ఆనాడు బ్రాహ్మణులు అంటే, పెరియార్ దానిపై ఉద్యమించి రద్దు చేయించారని గుర్తు చేశారు. సనాతన ధర్మాన్ని దేశము నుండి పారదోలినప్పుడే అన్ని వర్గాలకి సమన్యాయం జరుగుతుందన్నారు. ప్రధాని మోడీ అంబేద్కర్ పేరు జపిస్తారని, కాని ఆయన ఆశయాలను మాత్రం తుంగలో తొక్కుతున్నారన్నారు. దళితులపై దాడులు హత్యలు జరుగుతున్న ప్రాంతాలకు ప్రజా దళిత నేతలు వెళ్లే హక్కు లేకుండా మనువాదులు చేస్తున్నారన్నారు.

డి హెచ్ పి ఎస్ అనకాపల్లి జిల్లా గౌరవ అధ్యక్షులు డిసిహెచ్ రాజబాబు అధ్యక్షతన జరిగిన డిహెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు జే వి.ప్రభాకర్ మాట్లాడుతూ రాజ్యాంగం అమలు జరక్కుండా బిజెపి ప్రభుత్వం కుట్ర చేస్తుంది అన్నారు. సబ్ ప్లాన్ రూపొందించి నప్పుడు దళిత సంఘాలను భాగస్వామ్యం చేయాలన్నారు. ఈ సందర్భంగా పలు తీర్మానాలు ప్రవేశపెట్టారు.

కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. సుబ్బారావు, సిపిఎం రాష్ట్ర నాయకులు కే లోకనాథం, ఆర్పిఐ జాతీయ నాయకులు బొడ్డు కళ్యాణ్ రావు, జిల్లా అధ్యక్షులు వి.శివ ప్రకాష్, జిల్లా కార్యదర్శి కే సుబ్బన్న, ఎస్ రాజులు, జి రమేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

శ్వాసకోశ వ్యాధులకు ఉపశమనం

● 40 సంవత్సరాలు పైబడిన ప్రతీ ఒక్కరికి రక్తాన్ని సక్రమంగా ప్రసరించేలా చూసుకునే అవసరం ఉంది.

● మీ రక్తం నిర్ణీత వేగంతో శరీరంలోని ప్రతీ భాగానికి అందేలా చూసుకోవాలంటే మీకు వివిధ వన మూలికలతో కూడిన ప్రత్యేక ఔషధం సేవించవలసిన అవసరం ఉంది.

కార్డోరియం ప్లస్




కావల్సిన వారు సంప్రదించండి:
9393949347

మన రక్త ప్రసరణను సమతుల్యం చేయడమే కాకుండా గుండెలోని రక్త నాళములు, మెదడు యందలి రక్త నాళములు మరియు శ్వాసకోశముల యందలి నాడులను ధృఢంగా చేస్తుంది. వీటిలో ఉండే అడ్డంకులను త్వరితంగా అరగదీస్తుంది. ఫలితంగా మీరు గుండెపోటు, పక్షవాతం, ఉబ్బసం వంటి వ్యాధులు రాకుండా నివారించుకోగలుగుతారు. ఇప్పటికే బాధపడుతుంటే సంపూర్ణంగా జయించగలుగుతారు.

అన్ని గ్రామాలలోను, పట్టణాలలోను ప్రైవేట్ ప్రాక్టీస్ నిర్వహించే ఆర్ఎంపీ, పీఎంపీ, డీఏఎంపీ, బీఏఎంఎస్, హోమియో, నేచురోపతి, ఆల్టర్‌నేటివ్ మెడిసిన్, బీపీటీ అర్హతలు కలిగిన వైద్యులు, సాంప్రదాయ మూలికావైద్యం చేయువారు డీలర్‌షిప్ కొరకు సంప్రదించండి. స్వయం ఉపాధి పథకం కింద అలకనందా ఉత్పత్తులు విక్రయించగోరువారు కూడా సంప్రదించండి.

90 రోజుల కోర్సు కేవలం రూ. 2700/- మాత్రమే.
మీరు వాడండి- మిగిలిన వారిచే కూడా వాడించండి.
అందరూ ఆరోగ్యంగా ఉండండి.



జనహిత ట్రస్ట్(రి)
9-3-16, పిఠాపురం కోలని,
విశాఖపట్నం- 530003
ఫోన్: 8247526179
Compli

విశాఖ సమాచారమ్

ఆదివారం 17-03-2024

## రాజకీయ బరిలో బంధుత్వ బలాలు

రాజకీయాలలో అంతర్లీనంగా ప్రవహించే అతి శక్తివంతమైన లక్షణం అపనమ్మకం. రాజకీయాలలో నమ్మకం అనే పదానికి అర్థమే ఉండదు. ఎంతటి నిజాయితీపరులైనా రాజకీయాలలో ప్రవేశించాక అన్నిరకాల అపసవ్య మార్గాలకు అలవాటు పడతారు. నమ్మించడం, నమ్మకద్రోహం చేయడం, ఆశపెట్టడం, అవసరం తీరాక దానిని ఆడియాశ చేయడం, ఊరించడం, తర్వాత మిన్నకుండడం, రాజకీయ నాయకుల ప్రధాన లక్షణాలుగా చరిత్ర చెబుతోంది. ధర్మం- అధర్మం, నీతి-అవినీతి, ప్రేమ-కక్ష వంటి లక్షణాలతో కూడిన మనస్తత్వమే 'రాజకీయం' అనే పదానికి మూలాధారం. ఒక పనిని సాధించాలనుకుంటే వివిధ రకాల మంత్రాంగం రచించడం, అందుబాటులో ఉన్న యంత్రాంగాన్ని అందులో ఇమడ్చడం, తర్వాత తంత్రం నెరపడం పరిపాలన యొక్క ప్రధాన లక్షణం. ఇది రాజకీయ వాదులకు ఎప్పుడూ అధర్మంగా అనిపించదు. క్షీర-నీర న్యాయం రాజకీయాలలో కనబడేలా ప్రవర్తించగలగడం గొప్ప నేర్పరితనం. ఇంతటి నేర్పరితనాన్ని ప్రదర్శించాలంటే అందుకు నమ్మిన బంట్లు కావాలి.

రాజకీయాలలో ఒకరిని నమ్మడం అంటే తమను తాము బలిదానం చేసుకోవడమే అని కమ్యూనిస్టు నేతలు ఉద్ఘాటించారు. అధినేత ఏది సెలవిస్తే దానిని విచక్షణాలోచనలు లేకుండా గుడ్డిగా అనుకరించడమే రాజకీయ కార్యకర్తల లక్షణంగా రాజకీయ పాఠాలు చెప్పుకోబడతాయి. నీటముంచినా, పాల ముంచినా లేదా తలలు తెగ్గోసినా తమపై పూర్తిస్థాయి నియంత్రణ తమ నాయకుడికి అప్పగించడమే అసలు సిసలైన అనుచరగణం యొక్క లక్షణం. తన గురించి ఆలోచన మొదలైతే నిఘా తప్పదు. తన ఆలోచనలు బయటకు తెలిపితే స్థానభ్రంశం తప్పదు.

ఇలాంటి ఉద్విగ్నభరితమైన వాతావరణంలో తమకు విశ్వసనీయమైన వ్యక్తులుగా బయటవారిని పెట్టుకునే బదులు తమవారినే నియమించుకోవడం ఉత్తమమని రాజకీయ నేతలు విశ్వసిస్తున్నారు. ఫలితంగానే జవహర్‌లాల్ నెహ్రూ ఇందిరాగాంధీని తన రాజకీయ వారసురాలిగా తీర్చిదిద్దితే ఇందిరాగాంధీ సంజయ్‌గాంధీని తన రాజకీయ వారసుడిగా తయారు చేసుకుంది. ఆయన ఆకస్మిక మరణం ఇందిరాగాంధీని కృంగదీసినప్పటికీ రాహుల్‌గాంధీ రాజకీయాలలోకి రాలేదు. కానీ ఇందిర హత్య రాజీవ్‌గాంధీని రాజకీయాలలోకి లాగి ప్రధానమంత్రిని చేసింది. రాజీవ్‌గాంధీ హత్యానంతరం సోనియాగాంధీ భారతదేశ ప్రధానమంత్రి స్థానం కోసం శతధా ప్రయత్నించారు గాని ఆమె విదేశీ మహిళ అయిన కారణంగా ఆ స్థానం అందిపుచ్చుకోలేకపోయారు. అయితే తన కుమార్తె ప్రియాంకా వాద్రాను, కుమారుడు రాహుల్‌గాంధీని ఇందిర కుటుంబ వారసులుగా దేశ అధినాయకత్వ కుర్చీకి చేరువ చేసేందుకు ఆమె ఎంతో తప్పిస్తున్నారు. కానీ సోనియా గాంధీ అల్లుడు రాబర్ట్ వాద్రా అవినీతి ఆరోపణల్లో కూరుకుపోగా ప్రియాంకాగాంధీ రాజకీయాలలో రాణించలేక పోయారు. అలాగే రాహుల్‌గాంధీ తన రాజకీయ నైపుణ్యాన్ని పెంపొందించుకునేందుకు ఇంకా విద్యార్థి దశలోనే కృషి చేస్తున్నారు. రాహుల్ గాంధీకి ద్వంద్వ పౌరసత్వ సమస్య కూడా మెడపై కత్తిలా వ్రేలాడుతోంది.

కేంద్ర రాజకీయాలలో ఇంకా అనేకమంది తమతమ వారసులతో చేయగలిగినంత రాజకీయం చేసినప్పటికీ లాలూ ప్రసాద్ యాదవ్ జైలుకు పోతూ తన భార్యను ముఖ్యమంత్రి చేయగలిగారు. అనంతర పరిణామాలలో ఆయన కుమారులు, తదితర కుటుంబ సభ్యులు రాష్ట్ర అధినాయకత్వాన్ని చేపట్టడంలో విఫలమయ్యారు.

ఇక ఆంధ్రప్రదేశ్ రాజకీయాలకు వస్తే చిరకాలం ముఖ్యమంత్రులుగా పనిచేసిన జలగం వెంగళరావు, మర్రి చెన్నారెడ్డిలు తమ వారసులను పూర్తిగా తీర్చిదిద్దలేక పోయారు. దివంగత ఎన్టీ రామారావుదీ అదే పరిస్థితి. నేదురుమల్లి జనార్థనరెడ్డి, భవనం వెంకట్రామిరెడ్డి కూడా ఈ విషయంలో విజయులు కాలేదు. ఎన్టీఆర్ జీవితంలో లక్ష్మీపార్వతి ప్రవేశించి పెత్తనం చెలాయించడం ప్రారంభమయ్యాక ఆమె ప్రమేయాన్ని భరించలేని శాసనసభ్యులంతా చంద్రబాబుకు మద్దతు పలికి అకస్మాత్తుగా ఎన్టీఆర్‌ను గద్దె దించి చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేశారు. ఎన్టీఆర్ కుమారులు హరికృష్ణ, బాలకృష్ణ, కుమార్తె పురందేశ్వరి ఒక స్థాయికే పరిమితమయ్యారు. కానీ ఎన్టీఆర్ అల్లుడు చంద్రబాబు నాయుడు ఎన్టీఆర్ కంటే ముందు నుంచీ రాజకీయాలలో ఉన్న కారణంగా తన చతురతతో మూడుసార్లు ముఖ్యమంత్రిగా ఎన్నికవడమే కాకుండా నాల్గవసారి విజయం కోసం యుద్ధమే చేస్తున్నారు. అలాగే తన కుమారుడిని రాజకీయాలలో ప్రవేశపెట్టి తన వారసత్వం అప్పగించే యోచనలో కూడా చంద్రబాబు ఉన్నారు.

దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి స్వశక్తితో రాజకీయాలలో ఒకస్థాయికి చేరడమే కాకుండా తన తమ్ముడిని, కుమారుడిని, బావమరిదిని కూడా రాజకీయాలలో పైకి తీసుకువచ్చారు. ఆయన ఆకస్మిక మరణానంతరం ముఖ్యమంత్రి స్థానం కోసం ఓపిగ్గా ప్రయత్నించిన జగన్మోహనరెడ్డి ఎట్టకేలకు ముఖ్యమంత్రి కలను నెరవేర్చుకొని అదే సమయంలో తన తోబుట్టువును రాజకీయాలకు దూరం చేసేందుకు ప్రయత్నించారు. దురదృష్టవశాత్తు తాజాగా జరుగనున్న ఎన్నికల్లో ఆయన సోదరి షర్మిల తనకు వ్యతిరేకంగా ఒక పార్టీ అధ్యక్షురాలి స్థానంలో నిలబడి మాట్లాడుతూ ఆయన అనుచర వర్గాన్ని హడలెత్తిస్తోంది. రాజకీయ బంధుత్వాలు అంటే ఏమిటో ఈ కొద్ది వివరాలలోనే చాలా మటుకు అర్థం చేసుకోవచ్చు.

-నూరంపూడి వీరభద్రరావు

## భాషా ప్రయుక్త రాష్ట్రాల ఆద్యుడు పొట్టి శ్రీరాములు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అమర జీవి పొట్టి శ్రీరాములు ఒక గొప్ప త్యాగ మూర్తి, భాషా ప్రయుక్త రాష్ట్రాల ఆద్యుడు మహనీయుడు అని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి అన్నారు.

శనివారం ఉదయం స్థానిక కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ మందిరంలో అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటం వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి పుష్పాంజలి ఘటించారు. అనంతరం మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు 1901 మార్చి 16న జన్మించి 1952 డిసెంబరు 15న అమరులయ్యారని అన్నారు. ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించి, అమరజీవి యైన మహాపురుషుడని ఆయన త్యాగ ఫలితమే ఆంధ్ర రాష్ట్రం 1956 నవంబర్1 న ఏర్పడిందని అన్నారు. పొట్టి శ్రీరాములు 1930లో ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని జైలుశిక్ష అనుభవించాడని, తర్వాత మళ్ళీ 1941-42 సంవత్సర కాలంలో సత్యాగ్రహాలు, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొనడం వల్ల మూడుసార్లు జైలుశిక్ష అనుభవించాడని అన్నారు. ఆంధ్రులకు భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణ భూతుడైనవారని, మహాత్మా గాంధీ బోధించిన సత్యము, అహింస, హరిజనోద్ధరణ అనే ఆశయాలకొరకు జీవితాంతం కృషిచేసిన మహనీయుడని కొనియాడారు. ఈ మహనీయుని జ్ఞాపకార్థం రాష్ట్ర ప్రభుత్వం పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం స్థాపించిందని, నెల్లూరు జిల్లా పేరును 2008లో శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాగా మార్చారని, అమరజీవి పొట్టి శ్రీరాములు గారి గౌరవార్ధం తపాల శాఖ వారు 2000 మార్చి 16 లో ఒక ప్రత్యేక తపాల బిళ్ళను విడుదల చేసారని, మహనీయుల జయంతి వర్ధంతి కార్యక్రమాల ద్వారా వారి జీవిత విశేషాల నుండి స్ఫూర్తి పొంది యువత సన్మార్గంలో దేశ భక్తితో మెలగాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో డిఆర్ఓ దయానిధి, డిడి బిసి వెల్ఫేర్ కె.రాజేశ్వరి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, కలెక్టరేట్ ఏవో మరియు వివిధ శాఖల సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.

## బలమైన ప్రజాస్వామ్యానికి పునాది ఓటు



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** బలమైన ప్రజాస్వామ్యానికి పునాది ఓటు అని అరకు రిటర్నింగ్ అధికారి ఐటిడిఏ, పి ఓ. అభిషేక్ స్పష్టం చేసారు. శనివారం తన కార్యాలయంలో ఎన్నికల ప్రక్రియ, ఓటు హక్కు, ఓటు వినియోగంపై ఎన్నికల కమిషన్ రూపొందించిన గోడ పత్రికలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఓటరు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రలోభాలకు లోను కాకుండా ఓటు వేయాలని స్పష్టం చేసారు. అమూల్యమైన ఓటు ప్రాధాన్యతను ప్రతీ ఒక్కరూ గుర్తించాలని చెప్పారు. ప్రతీ ఒక్కరూ ఓటు వేయాలని సూచించారు. విలువైన ఓటును వృధా చేయకూడదన్నారు. గోడ పత్రికలను ప్రధాన కూడళ్లలోను, ప్రభుత్వ కార్యాలయాలు లోను అతికించి ఓటర్లను చైతన్య వంతం చేయాలని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఉప కలెక్టర్ వి.వి.ఎస్. శర్మ, జి.మాడుగుల డిప్యూటీ తాహశీల్దార్ అప్పల స్వామి, పి. ఎం.యు ప్రోగ్రాం అధికారి రామ్ గోపాల్, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తీవ్రగాయాలతో రక్తమోడుతూ పరీక్షలు రాసిన విద్యార్థులు



ప్రస్తుతం దేశంలోని పలు రాష్ట్రాల్లో ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగుతున్నాయి. ఇవి విద్యార్థులకు ఎంతో కీలకమైనవి. అందుకే ఈ పరీక్షలను మిస్సవ్వకూడదని భావిస్తారు. రాజస్థాన్‌లోని జైపూర్‌కు చెందిన ముగ్గురు విద్యార్థులు పరీక్ష రాసేందుకు వెళ్తూ యాక్సిడెంట్‌కు గురయ్యారు. అయినా లెక్కచేయకుండా పరీక్ష కేంద్రానికి చేరుకుని రక్తమోడుతున్నా పరీక్షలు రాసి అందరితో శభాష్ అనిపించుకున్నారు. ఈ ఘటన రాజస్థాన్‌లో చోటుచేసుకుంది. పోలీసుల వివరాలు ప్రకారం జైపూర్‌కు చెందిన ముగ్గురు విద్యార్థులు రాజస్థాన్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ నిర్వహిస్తున్న పరీక్షలకు హాజరయ్యేందుదుకు ఉదయం 7: 45 గంటలకు బైక్‌పై బయలుదేరారు. అయితే సెంటర్‌కు చేరుకునేలోగా వారి బైక్‌ను ?ప్రయాణికుల వ్యాన్ ఢీకొంది. దీంతో ఆ విద్యార్థులకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే వారిని స్థానికులు సమీపంలోని ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అక్కడ వారి గాయాలకు డ్రెస్సింగ్ చేశారు. అదే పరిస్థితిలో వారు పరీక్షా కేంద్రానికి చేరుకున్నారు. అయితే వారు అక్కడికి 10 నిమిషాలు ఆలస్యంగా వెళ్లారు. పరీక్ష హాలులో ఉన్న ఉపాధ్యాయులకు తమ పరిస్థితి వివరించి ఎగ్జామ్ రాసేందుకు అనుమతి ఇవ్వాలని వేడుకున్నారు. అర్థం చేసుకున్న ఉపాధ్యాయులు విద్యార్థులకు అనుమతిచ్చారు. ఆనందంతో పరీక్ష పేపర్ తీసుకొని విద్యార్థులు పరీక్ష రాసారు. విద్యార్థులు వారి కాళ్ల నుంచి రక్తం కారుతున్నా లెక్కచేయకుండా పరీక్షపైనే ఫోకస్ చేసి ఎగ్జామ్ కంప్లీట్ చేశారు. చదువు, కెరీర్‌పై వారికున్న డెడికేషన్‌కు తోటి విద్యార్థులు, ఉపాధ్యాయులు అంతా హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులను అభినందించారు. ఈ విద్యార్థులు ఓ ప్రైవేట్ పాఠశాలలకు చెందిన వారని తెలిపారు. వీరిని మన్‌పురా మచాడీ నివాసి లోకేష్ యాదవ్, ఉదయపురియా నివాసి అంకిత్ గుర్జార్, ఏకలవ్య పుల్వాడియాగా గుర్తించారు.

## నేడు జరిగే గ్రూప్-1 స్క్రీనింగ్ పరీక్షకు పటిష్ట ఏర్పాట్లు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నేడు (మార్చి 17వ తేదీన)(ఆదివారం) జిల్లాలో జరిగే గ్రూప్ -1 స్క్రీనింగ్ పరీక్షకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని, విజయవంతంగా నిర్వహిం చేందుకు సమష్టి కృషి చేయాలని అధికారులను జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ ఆదేశించారు. పరీక్ష నిర్వహణ, ఇతర ఏర్పాట్లపై కలెక్టరేట్ వీసీ హాలులో చీఫ్ సూరిం టెండెంట్లు, లైజనింగ్ అధికారులతో ఆయన సమీక్ష సమా వేశం నిర్వహించారు. పరీక్షను సజావుగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై మార్గనిర్దేశకాలు జారీ చేశారు.

జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ 17వ తేదీన జిల్లా వ్యాప్తంగా 35 కేంద్రాల్లో పరీక్ష జరుగుతుందని, 19,664 మంది అభ్యర్థులు హాజరవుతున్నారని, సంబంధిత ఏర్పాట్లు పక్కాగా చేయాలని పేర్కొన్నారు. పేపర్-1 పరీక్ష ఉదయం 10.00 నుంచి 12.00 గంటల వరకు, పేపర్-2 మధ్యాహ్నం 2.00 నుంచి 4.00 గంటల వరకు రెండు దఫాలుగా జరుగుతుందని వెల్లడించారు. ఉదయం 9.00 నుంచి 9.30 గంటల మధ్యలో గ్రేస్ పరియడ్ 15 నిమిషాలతో కలిపి 9.45 గంటల వరకు, మధ్యాహ్నం 1.00 నుంచి 1.30 గంటల మధ్యలో గ్రేస్ పరియడ్ 15 నిమిషాలతో కలిపి 1.45 గంటల వరకు అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతించాలని జేసీ స్పష్టం చేశారు. చీఫ్ సూపరింటెండెంట్లు, లైజనింగ్ అధికారులు, అభ్యర్థుల సౌకర్యం దృష్ట్యా విశాఖపట్టణం జిల్లా కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని చెప్పారు. 0891 - 2590100, 0891 - 2590102 నంబర్లు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు.

చీఫ్ సూపరింటెండెంట్లు, లైజనింగ్ అధికారులు సమన్వయంతో వ్యవహరించాలని, పరీక్షను విజయవంతంగా నిర్వహించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ఆయా పరీక్షా కేంద్రాలను ముందుగానే చూసుకోవాలని, ఇన్విజలేటర్లతో ముందస్తు సమావేశం నిర్వహించి మార్గనిర్దేశకాలపై అవగాహన కల్పించాలని చెప్పారు. పరీక్ష జరిగే రోజు ఉదయం 7.00 గంటలకు కలెక్టరేట్ స్ట్రాంగ్ రూంకు వచ్చి రెండు పూటలకు సంబంధించిన పరీక్షా పత్రాలను తీసుకెళ్లాలని అధికారులకు సూచించారు. పరీక్ష కేంద్రాలు, సిట్టింగ్ అరేంజ్మెంట్లు ముం దుగానే సరిచూసుకోవాలని, పరీక్ష నిర్వహణకు సంబంధించి ఏమైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవాలని హితవు పలికారు. కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు నిర్వహించాలని, వైద్యాధికారులు శిబిరాలు పెట్టాలని సూచించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. ప్రతీ పరీక్షా కేంద్రంలోనూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు చెప్పారు. తాగునీటి సదుపాయం కల్పించాలని, పారిశుధ్య చర్యలు చేపట్టాలన్నారు.

అభ్యర్థులు కేంద్రాలకు సులువుగా చేరుకునేలా సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని, నూతన అభ్యర్థులు కూడా పరీక్షకు హాజరయ్యే అవకాశం ఉన్నందున ఓ.ఎం.ఆర్. షీటు వినియోగంపై అవగాహన కల్పించేలా ఇన్విజలేటర్లకు చెప్పాలన్నారు. అభ్యర్థులెవ్వరూ ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలను తీసుకొచ్చేందుకు వీలు లేదని, అనుమంతించరాదని జేసీ స్పష్టం చేశారు. ఏపీపీఎస్సీ నిబంధనల మేరకు పరీక్షను సజావుగా, విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులందరూ సమష్టి కృషి చేయాలని జేసీ ఈ సందర్భంగా సూచించారు.

పరీక్షను పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని, వారికి అప్పగించిన బాధ్యతలను విధిగా నిర్వర్తించాలని జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్ పేర్కొన్నారు. ఏయే అధికారులు ఏయే చర్యలు చేపట్టాలో ఏపీపీఎస్సీ అందజేసిన బుక్లెట్ చదివి వినిపించారు. కేంద్రాల వద్ద కేటాయిస్తున్నారో అందుబాటులో ఉంచే పోలీసు, వైద్య సిబ్బంది వివరాలను నివేదించాలని ఆయా శాఖల అధికారులను కోరారు.

సమావేశంలో చీఫ్ సూపరింటెండెంట్లు, లైజనింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నూకాంబిక అమ్మవారిని దర్శించుకున్న గంట్ల



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఉత్తరాంధ్ర ప్రాంత వాసుల ఇలవేల్ పోయిన శ్రీ అనకాపల్లి నూకాంబిక అమ్మవారిని శనివారం సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండల సభ్యులు, విశాఖ విమానాశ్రయ సలహా మండల సభ్యులు, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ పండితులు ఆయనకు ఘన స్వాగతం పలికి అమ్మవారి దర్శనం అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు. ఎంతో మహిమగల నూకాంబికా అమ్మవారిని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందని, సమాజంలో అందరూ బాగుండడంతో పాటు తాను కూడా మరింత అభివృద్ధి చెందాలని అమ్మవారిని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములకు జిల్లా కలెక్టర్ నివాళి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** అమరజీవి పొట్టి శ్రీరాములకు జిల్లా కలెక్టర్ డా॥ ఎ. మల్లిఖార్జున ఘన నివాళులర్పించారు. శనివారం పొట్టి శ్రీరాములు జయంతిని పురస్కరించు కొని జిల్లా కలెక్టరేట్ వీసీ హాలులో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన జీవీఎంసీ కమిషన్ సాయికాంత్ వర్మతో కలిసి అమరజీవి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్, కలెక్టరేట్ ఏవో బీఎస్ దేవ్ ప్రసాద్, ఇతర అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 18వ తేదీ నుంచి ఒంటిపూట బడులు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మార్చి 18వ తేదీ నుంచి ఒకటో తరగతి నుంచి 9వ తరగతి వరకు ఒంటిపూట బడులు నిర్వహిం చనున్నట్లు జిల్లా కలెక్టర్ డా॥ ఎ. మల్లిఖార్జున విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. ఉదయం 7.45 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు అన్ని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు నిర్వహించాలని స్పష్టం చేశారు. ఎస్.ఎస్.సి. రెగ్యులర్ పరీక్షా కేంద్రాలను కలిగి ఉన్న పాఠశాలల్లో తరగతులను మధ్యాహ్న సెషన్లో మాత్రమే నిర్వహించాలన్నారు. సాధారణ ఎస్.ఎస్.సి., ఓపెన్ స్కూల్ పరీక్షా కేంద్రాలు రెండింటినీ కలిగి ఉన్న ఒకటి నుంచి 9వ తరగతి వరకు నిర్వహించే పాఠశాలలకు 18వ తేదీ నుంచి సెలవులు ప్రకటించాలని ప్రభుత్వం నిర్ణయించిందని పేర్కొన్నారు.

వేసవిలో ఎండ వేడిమిని నివారించడానికి, అన్ని పాఠశాలల్లో తగినంత తాగునీరు అందుబాటులో ఉంచాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులు వడదెబ్బ బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, మెడికల్ సిబ్బందిని అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు.

## ఎన్నికల నియమావళి పాటిస్తూ విధులు నిర్వహించాలి



**రాంబిల్లి, (విశాఖ సమాచారమ్):** సార్వత్రిక ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో ఎన్నికల కమీషన్ ఆదేశాలును పాటించి విధులు నిర్వహించాలని శనివారం నాడు రాంబిల్లి మండల తహసీల్దార్ బి.అప్పలస్వామి, ఎంపీడీఓ ఎస్. వెంకటా చలంలు ఆదేశించారు. మండల కేంద్రం రాంబిల్లి మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ సెక్రటరీలు, విర్వోలు, బిఎల్వోలు, విఆర్ఏలతో వీరు సమావేశం నిర్వహించి ఎన్నికల కమీషన్ అదేశించిన వివరాలను తెలియజేశారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినవాటి నుంచి ఎన్నికల ఫలితాలు వచ్చేంతవరకు సిబ్బంది ఎన్నికల నియమావళిని సక్రమంగా పాటించి విధులు నిర్వహించాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామాల్లో ఏర్పాటు చేసిన రాజకీయ నేతలు పోస్టర్లు, కటౌటులు, హోర్డిం గులు, పోస్టర్లును తొలగించాలని సూచించారు. గ్రామాల్లోని రాజకీయ నేతలు విగ్రహాలకు కూడా కవర్లుతో మూసి వేయాలన్నారు. రాజకీయ నేతలు సమావేశాలకు వెళ్ళరాదన్నారు. రాజకీయ నేతల ప్రలోభానికి గురికారాదన్నారు. నిభందనలకు విరుద్ధంగా విధులు నిర్వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీల సెక్రటరీలు, విఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

## స్పందన కార్యక్రమము రద్దు

**విజయనగరం:** జిల్లాలో కలెక్టర్ కార్యాలయము, ఆడిటోరియంలో నిర్వహించు స్పందన కార్యక్రమము తేదీ 16.03.2024 నుండి జనరెల్ ఎలక్షన్ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎన్నికల ప్రక్రియ ముగిసేవరకు స్పందన కార్యక్రమము నిర్వహించాబడదని తెలియజేయడమైనది.

# రోజూ ఉదయాన్నే నానబెట్టిన మెంతులు తినడం వల్ల కలిగే ప్రయోజనాలు



మన ఇంటి వంటగదిలో అనేక ఆరోగ్యాన్ని ప్రోత్సహించే ఉత్పత్తులు ఉన్నాయి. ముఖ్యంగా పెట్టె తీసుకుంటే అందులోని ప్రతి వస్తువు శరీరంలో మాయాజాలాన్ని కలిగిస్తుంది. అందులో మెంతులు ఒకటి.

చేదు రుచిని కలిగి ఉండే మెంతికూరను వివిధ వంటలలో మసాలాగా ఉపయోగిస్తారు. రోజూ మెంతికూర తీసుకోవడం వల్ల శరీరంలో వేడి తగ్గుతుందని మనందరికీ తెలుసు.

అయితే రాత్రి పడుకునే ముందు మెంతికూరను నీళ్లలో నానబెట్టి, మరుసటి రోజు ఉదయం ఖాళీ కడుపుతో ఆ నీటిలో నానబెట్టిన పెసరపప్పును తీసుకుంటే ఇంకా మంచి ఫలితాలు వస్తాయి.

ప్రతి రోజు ఉదయం ఖాళీ కడుపుతో నీటిలో నానబెట్టిన ఒక చెంచా మెంతికూర తినడం వల్ల కలిగే ప్రయోజనాలు క్రింద ఉన్నాయి.

1. **జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది:** మెంతులు సహజసిద్ధమైన యాంటాసిడ్. దీన్ని తీసుకోవడం వల్ల అసిడిటీ, కడుపు ఉబ్బరం, కడుపు ఉబ్బరం వంటి జీర్ణ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే పెసరపప్పును నీటిలో నానబెట్టి, ఆ నీటితో మెంతికూరను సేవిస్తే మరింత మెరుగైన ఫలితాలు వస్తాయి.

2. **కొలెస్ట్రాల్ కట్టుబడి ఉంటుంది:** ఈ రోజుల్లో చాలా మందికి కొలెస్ట్రాల్ సమస్యలు ఉన్నాయి. కొలెస్ట్రాల్ నియంత్రణలో లేకపోతే, అది గుండెపోటు వంటి గుండె జబ్బుల ప్రమాదాన్ని పెంచుతుంది. ఈ కొలెస్ట్రాల్‌ను నియంత్రించడంలో మెంతులు ఎంతగానో సహకరిస్తాయి. అందుకు మెంతి కూరను నీళ్లలో నానబెట్టి ఆ నీటితో సేవించాలి. తద్వారా మెంతికూరలోని ఫ్లేవనాయిడ్స్ శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తాయి. కొలెస్ట్రాల్ సమస్య ఉన్నవారు దీన్ని రోజూ తీసుకుంటే కొలెస్ట్రాల్ ఖచ్చితంగా అదుపులో ఉంటుంది.

3. **బహిష్టు నొప్పి తగ్గుతుంది:** స్త్రీలు రోజూ మెంతికూరను నీటిలో నానబెట్టి, మెంతికూరను నీటితో కలిపి తీసుకుంటే, దానిలోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఋతు నొప్పి మరియు నొప్పి నుండి ఉపశమనం కలిగిస్తాయి. మెంతి నీటిలో ఉండే ఆల్కలాయిడ్స్ ఋతు నొప్పిని తగ్గించడంలో సహాయపడతాయని అనేక అధ్యయనాలు చెబుతున్నాయి.

4. **బరువు తగ్గడంలో సహాయపడుతుంది:** ఈ రోజుల్లో ఊబకాయం చాలా మందిని ఆందోళనకు గురిచేస్తోంది. మీరు కూడా ఊబకాయంతో బాధ పడుతున్నారా? బరువు తగ్గడానికి ప్రయత్నిస్తున్నారా? కాబట్టి ప్రతిరోజూ మెంతికూరను నానబెట్టి ఉదయం ఖాళీ కడుపుతో తినండి. ఇది శరీరం యొక్క జీవక్రియను పెంచుతుంది, శరీరంలో వేడిని ఉత్పత్తి చేస్తుంది మరియు బరువు తగ్గించే ప్రక్రియను వేగవంతం చేస్తుంది.

5. **చర్మం మరియు జుట్టుకు మంచిది :** మెంతికూరలో డయోస్జెనిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇందులో యాంటీ బాక్టీరియల్ మరియు యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉన్నాయి. ఇవన్నీ చర్మం మరియు జుట్టుకు ఎటువంటి హాని కలిగించకుండా మంచి రక్షణను అందిస్తాయి మరియు ఆరోగ్యంగా మరియు అందంగా ఉండటానికి సహాయపడతాయి. కాబట్టి మీరు ఎక్కువ కాలం యవ్వనంగా, అందంగా కనిపించాలంటే మెంతి కూరను నానబెట్టి రోజూ తినండి.

# దంతాల మధ్య గ్యాప్ పోగొట్టుకోవడానికి ఇలా చేసి చూడండి



నవ్వే ముఖం ముఖానికి అందాన్ని ఇస్తుంది. తెల్లగా మరియు ఆరోగ్యంగా ఉండే దంతాలు ఆ చిరునవ్వును అందంగా మారుస్తాయి. దంతాల ప్రాముఖ్యత గురించి సామెత చెబుతుంది. దంతాలను చూసి శరీర ఆరోగ్యాన్ని తెలుసుకోవచ్చునని వైద్యశాస్త్రం చెబుతోంది. కాబట్టి మీరు మీ దంతాలను శుభ్రంగా మరియు ఆరోగ్యంగా ఉంచుకుంటే, మీ ఆరోగ్యాన్ని ప్రభావితం చేసే కారకాల నుండి సులభంగా తప్పించుకోవచ్చు. ఈ విభాగంలో మీరు మీ దంత ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవాలో వివరాలను కనుగొంటారు.

**కృత్రిమ దంతాలు:** డెంటల్ క్లినిక్‌లో, మీరు రెండు దంతాల మధ్య అంతరాన్ని మూసి వేయడానికి రెండు దంతాల మధ్య దంత ఇంప్లాంట్‌ను ఉంచవచ్చు. చిన్న దంతాలు ఉన్నవారికి ఇది అనుకూలంగా ఉంటుంది. కానీ అన్ని దంతాల మధ్య ఖాళీలు ఉంటే వాటిని పూరించడం తప్పు. మీరు అలా స్టఫ్ చేయడానికి ప్రయత్నిస్తే, దంతాల చిగుళ్ళు ప్రభావితం కావచ్చు. దంతాలు పెద్దవిగా మరియు కృత్రిమంగా కనిపిస్తాయి.

**బ్రష్ :** బ్రష్‌లు మూడు రకాలుగా లభిస్తాయి - హార్డ్, మీడియం మరియు సాఫ్ట్. దంతవైద్యులు సాధారణంగా హార్డ్ బ్రష్‌లను సిఫారసు చేయరు. పంటి నొప్పి సమస్య ఉన్నవారు సాఫ్ట్ టైప్ టూత్ బ్రష్ లు వాడాలి మరికొందరు మీడియం టైప్ బ్రష్ లు మాత్రమే వాడాలి. బ్రష్ హెడ్ చిన్నగా ఉంటేనే మంచి బ్రష్ అవుతుంది. అప్పుడు మాత్రమే దంత వరుసలోని అన్ని ప్రాంతాలను చేరుకోవడానికి మరియు శుభ్రం చేయడానికి సౌకర్యంగా ఉంటుంది.

**రెండుసార్లు :** రోజుకు రెండుసార్లు ఉదయం మరియు రాత్రి పళ్ళు తోముకోవడం అవసరం. అలాగే తిన్న తర్వాత ప్రతిసారి పుక్కిలించడం అవసరం. ఇది ఆహారపదార్థాలు పళ్లకు అంటుకోకుండా చేస్తుంది.

**ఆయిల్ పుల్లింగ్ :** ప్రతిరోజూ ఉదయం పళ్ళు తోమకుండా స్వచ్ఛమైన ఆవనూనెతో స్విష్ చేయడం వల్ల దంతాల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. ఆయిల్ పుల్లింగ్ కేవలం దంతాల ఆరోగ్యాన్ని కాపాడదు. శరీరంలో కొన్ని మంచి ఆరోగ్య మార్పులు కూడా సంభవిస్తాయి.

**ఫ్లాక్సింగ్ :** బ్రష్ చేయడం ద్వారా దంతాల ముందు, పైభాగం మరియు వెనుక భాగాన్ని శుభ్రం చేస్తాము. అయితే, బ్రష్ రెండు దంతాల మధ్య ప్రాంతానికి చేరుకోదు. ఇక్కడే ఆహార కణాలు చిక్కుకుపోతాయి. రోజూ ఫ్లాస్ చేయడం వల్ల దంతాల మధ్య ఉన్న ఆహార కణాలను తొలగించవచ్చు. మైనం పూసిన ఒక సన్నని దారం రెండు దంతాల మధ్య పంపబడుతుంది మరియు ఆహార కణాలు మరియు శిధిలాలను తొలగించడానికి శాంతముగా పైకి క్రిందికి లాగబడుతుంది. ఈ ప్రయోజనం కోసం డెంటల్ ఫ్లాసింగ్ కార్డ్‌లను మాత్రమే కొనుగోలు చేయాలి మరియు ఉపయోగించాలి.

**సహజంగా శుభ్రపరచడం:** రోజూ ఒకటి లేదా రెండు కప్పుల కంటే ఎక్కువ కాఫీ, టీ మొదలైనవి తాగవద్దు. ధూమపానం, మద్యం సేవించడం, కోలా కలిపిన శీతల పానీయాలు తాగడం, పుచ్చకాయ తినడం వల్ల పళ్లపై మరకలు ఏర్పడి దంతాల ఆరోగ్యం దెబ్బతింటుంది.

**దంతాలకు దెబ్బలు నిరోధించడానికి:** స్కేటింగ్, బాక్సింగ్ మరియు ఫుట్‌బాల్ ఆటలలో పిల్లలు ముఖం మీద దెబ్బలు తగిలే అవకాశం ఉంది. వారు తమ నోటిలో రబ్బరు వలె అనువైన 'మౌత్ గార్డ్' పరికరంతో ఆడుకోవచ్చు. పిల్లల దవడ పరిమాణం ప్రకారం దీన్ని చేయవచ్చు. ఇది ఆడేటప్పుడు దంతాలకు నేరుగా దెబ్బతినకుండా నివారించవచ్చు.

**ఉప్పు:** దంతాలు తెల్లబడటానికి ఉప్పు చాలా ప్రభావవంతంగా ఉంటుంది. రోజూ ఉప్పు నీటితో పుక్కిలించడం మేలు చేస్తుంది.

**పండ్లు:** చెరకు మరియు పైనాపిల్ వంటి పండ్లు తినడం ద్వారా దంతాల మధ్య ఉండే ఆహారం మరియు ఇతర పదార్థాలు న్యాచురల్‌గా బ్రషాట్ అయిపోతాయి. కాబట్టి వీలైనంతగా నమిలి తినడం మరియు పీచుపదార్థాలున్న పళ్ళు తినడం మంచిది.

**క్లిప్ ధరించి:** "క్లిప్‌లు ఉత్తమ ఎంపిక. ఇది దవడ ఎముకకు దగ్గరగా దంతాలను తరలించడానికి అనుమతిస్తుంది మరియు శాశ్వత చికిత్సగా పరిగణించబడుతుంది. "మీరు క్లిప్‌లను ధరించడానికి ఇష్టపడకపోతే, ఇప్పుడు రంగులేని, దంతాల మీద సరిపోయే కవర్-వంటి ఉపకరణాలు ఉన్నాయి. ఇది నిర్ణీత వ్యవధిలో ధరించాలి. దంతాలు కదలడం ప్రారంభించి నప్పుడు, మరొక 'సెట్' అందించబడుతుంది. ఆర్థోడాంటిస్ట్‌ను సంప్రదించి, దంతాలను సరిచేయడానికి కనీసం ఒక సంవత్సరం పాటు నిరంతర చికిత్సగా వాటిని ధరించండి.

**క్లిప్ రకాలు:** దంతాల మధ్య ఖాళీలను పరిష్కరించడానికి మరియు దంతాలను సమలేఖనం చేయడానికి క్లిప్పింగ్ శాశ్వత పరిష్కారం. ఈ క్లిప్‌లను తాత్కాలికంగా లేదా శాశ్వతంగా ధరించవచ్చు. కానీ క్లిప్ ఆన్‌లో ఉన్నప్పుడు దంతాల మీద పేరుకుపోయిన మురికి మరియు చెత్తను శుభ్రం చేయడం అవసరం.

# ముఖం, మెడ మీద ఇబ్బంది పెట్టే పులిపిర్లు పైనాపిల్, వెల్లుల్లి రసాన్ని రాస్తే రాలిపోతాయా



కొంతమందికి చర్మంపై స్థానికీకరించిన మొటిమలు ఉంటాయి. ఈ మొటిమలు పుట్టుమచ్చలా కనిపిస్తాయి. దీంతో ఎలాంటి సమస్య లేదు. అయితే ఇవి అందాన్ని పాడు చేస్తున్నాయి. ఈ మొటిమలకు కారణం కొల్లాజెన్ మరియు రక్త నాళాలు కలిసి చర్మం పైభాగంలో మొటిమలను ఏర్పరుస్తాయి.

మన ఇంటి వంటగదిలో ఉన్న కొన్ని వస్తువులను క్రింద జాబితా చేసాము. నొప్పి లేకుండా మీ శరీరం నుండి మొటిమలను తొలగించడానికి మీరు వాటిలో దేనినైనా ఉపయోగించవచ్చు.

**అల్లం:** ప్రతి ఇంట్లో అల్లం ఉంచుతాం. ఈ అల్లం తురుము లేదా గ్రైండ్ చేసి దాని నుండి రసాన్ని తీయండి. మొటిమలపై రసాన్ని ఎప్పటికప్పుడు ఉంచాలి. మొటిమ దానికదే రాలిపోతుంది. పెద్ద మొటిమ అయితే గూడులో పెట్టుకోవచ్చు.

**అనాస పండు:** పైనాపిల్ ఆశ్చర్యంగా ఉందా? అవును. పైనాపిల్ రసాన్ని మొటిమల పై రాస్తే మొటిమలు రాలిపోతాయి.

**ఉల్లిపాయ రసం :** ఒక చిన్న ఉల్లిపాయ రసాన్ని గ్రైండ్ చేయండి లేదా పౌండ్ చేసి ఆ రసాన్ని మొటిమల మీద రాయండి. మొదటి సారి చిరాకుగా అనిపించింది. కానీ వెంటనే మొటిమ రాలిపోతుంది.

**ఆపిల్ సైడర్ వెనిగర్ :** యాపిల్ సైడర్ వెనిగర్ కొవ్వును కరిగించడమే కాకుండా మొటి మలను కూడా కరిగిస్తుంది. ప్రతి రోజూ ఉదయం మరియు సాయంత్రం కొన్ని చుక్కల యాపిల్ సైడర్ వెనిగర్ మొటిమల మీద వేస్తే మొటిమలు మాయమ వుతాయి.

**టీ ట్రీ ఆయిల్ :** మీరు పైన పేర్కొన్న ఇతర పదార్థాల నుండి తేలికపాటి చికాకును అనుభవిస్తే మీరు టీ ట్రీ ఎసెన్షియల్ ఆయిల్‌ను విస్తారంగా ఉపయోగించవచ్చు. చల్లగా ఉంటుంది. మొటిమ మచ్చ కూడా గుర్తించబడకుండా రాలిపోతుంది.

**నిమ్మరసం:** చర్మ సమస్యలకు నిమ్మకాయ అద్భుతమైన ఔషధం అని అందరికీ తెలిసిందే. ఇది మొటిమలకు కూడా వర్తిస్తుంది. మొటిమ ఉన్న చోట నిమ్మరసాన్ని తరచుగా రాసుకుంటే మొటిమ చాలా త్వరగా రాలిపోతుంది.

**వెల్లుల్లి :** వెల్లుల్లి ఉల్లి లాంటిది. మీరు దీన్ని మొదటిసారి ఉపయోగించినప్పుడు, ఇది కొంత చికాకు కలిగించవచ్చు. కానీ వెల్లుల్లి పైన పేర్కొన్న అన్ని పదార్థాల కంటే మొటిమలను వేగంగా రాలిపోయేలా చేస్తుంది.

**అలోవెరా జెల్ :** అలోవెరా ఒక కూలింగ్ ఏజెంట్. కాబట్టి మీరు పిల్లలకు మొటిమలు ఉన్న ప్రదేశాలలో ఈ జెల్‌ను అప్లై చేయవచ్చు. నొప్పి లేదా చికాకు లేకుండా మొటిమలు రాలిపోతాయి.

# మొక్కజొన్న ప్రయోజనాలు తెలిస్తే అస్సలు వదిలిపెట్టరు



మొక్కజొన్న అంటే దాదాపు తెలియని, తినని వారుండరు. మొక్కజొన్నలో విటమిన్లు పుష్కలంగా లభ్యమవుతాయి. మొక్కజొన్నతో చేసిన ఆహార పదార్థాలు తిన్నా మంచిదేనని నిపుణులు సూచిస్తున్నారు. అందులోనూ ప్రస్తుతం ఉన్న వర్షాకాలంలో వేడివేడిగా కాల్చిన మొక్కజొన్న తింటుంటే అహా!... ఆ రుచే వేరు. మొక్కజొన్న గింజలు మంచి బలమైన ఆహార పదార్థం.

వీటిల్లో లినోలిక్ ఆసిడ్, విటమిన్ ఇ, బి 1, బీ 6, నియాసిన్, ఫోలిక్ ఆసిడ్‌లు ఎక్కువగా ఉంటాయి. మొక్కజొన్నలో ఉండే పీచు పదార్థం జీర్ణక్రియకు బాగా పనిచేస్తుంది. వర్షాకాలంలో కాల్చిన మొక్కజొన్న తింటే వివిధ రకాల వైరస్‌లు, బ్యాక్టీరియా నుండి రక్షిస్తుంది. వర్షపు నీటిలో తడిస్తే చర్మం దెబ్బతినే అవకాశం ఉంది. కాబట్టి ఈ నష్టాన్ని నివారించడానికి కాల్చిన మొక్కజొన్న తింటే మేలు.

రకరకాల వ్యాధులకు ఇది ఒక రకంగా యముడు లాంటిదని చెప్పవచ్చు. వర్షాకాలంలో జుట్టు తరచుగా రాలిపోతుంది. గరుకుగా కూడా మారుతుంది. అటువంటి పరిస్థితిలో మీరు మొక్కజొన్న తినడం ద్వారా ప్రయోజనాలను పొందవచ్చు. మొక్కజొన్న తినడం వల్ల జుట్టు తేమగా ఉంటుంది. ఇది జుట్టు పెరుగుదలకు కూడా సహాయ పడుతుంది.

మొక్కజొన్న గురించి ఎంత చెప్పినా తక్కువే అని చెప్పవచ్చు. దీనిలో కావాలసినన్ని మినరల్స్ ఉంటాయి. మెగ్నీషియం, ఐరన్, కాపర్, ఫాస్పరస్ వంటివి ఉంటాయి కాబట్టి వీటిని తింటే ఎముకలు గట్టిపడతాయి. ఇందులో ఉండే లినోలె యాసిడ్ చర్మమంటలను, ర్యాష్‌లను తగ్గిస్తుంది.

మొక్కజొన్న మధుమేహంతో బాధపడే వారికి చాలా మంచి చేస్తుంది. అందువల్ల మొక్కొజొన్నను రెగ్యులర్‌గా ఏదో ఒక రూపంలో తీసుకోవడం శరీరానికి మంచిది. మ్నొక్కజొన్నలో అధికంగా ఉండే యాంటీ ఆక్సిడెంట్లు చర్మాన్ని కాంతిమంతంగా ఉంచడమేకాక శరీరంపై ముడతలు రాకుండా చేస్తాయట.

# ఇన్సులిన్ లెవెల్స్‌ను ప్రభావితం చేసే దాల్చిన చెక్క



వంటిల్లు వైద్యశాల అని ఊరికే అనలేదు పెద్దలు. ఆడవారు వంట గదిలో ఉపయోగించే వాటితో ఎన్నో వ్యాధులకు, సమస్యలకు చెక్ పెట్టవచ్చు. కాస్త శ్రద్ధ తీసుకుని రోజూ వాడటం వల్ల సమస్యలకు దూరంగా ఉంటాం. వంటింట్లో మనకు అద్భుతంగా ఉపయోగించే పదార్థం 'దాల్చిన చెక్క'. దీన్ని మనం ఎక్కువగా పలావ్, బిర్యాని, మసాల వాటిల్లో ఎక్కువగా ఉపయోగిస్తాం. అయితే ఈ దాల్చిన చెక్కను ఇలా కూడా వాడితే చాలా హెల్త్ ప్రాబ్లమ్స్‌కి బైబై చెప్పవచ్చు.

ప్రస్తుతం అధిక బరువతో చాలా మంది బాధపడుతున్నారు. జీవనశైలిలో మార్పులు, ఆహారపు అలవాట్లు మారడం, నిద్రలేమి, పని ఒత్తిడి, టెన్షన్‌కు గురవ్వడంతో శరీరంలో కొవ్వు పెరిగిపోతుంది. దీని వల్ల డయాబెటీస్, రక్తపోటు, గుండె సంబంధిత వ్యాధులకు దారి తీస్తుంది.

దాల్చిన చెక్కలో యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు అనేక సమస్యలను దూరం చేస్తాయి. దాల్చిన చెక్క వేడి రుచిని కలిగి ఉంటుంది.

మన ఆహారంలోకి దాల్చిన చెక్కను చేర్చుకోవడం ద్వారా శరీరంలో కొవ్వు త్వరగా కరిగే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. దాల్చిన చెక్కలో ఉండే యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు పొట్టలోని చెడు బ్యాక్టీరియాను తొలగించి మనం తీసుకున్న ఆహారాన్ని సాఫీగా జీర్ణం అయ్యేలా చేస్తుంది.

రక్తంలో చక్కెర స్థాయిలు పెరగడం వల్ల శరీరంలో కొవ్వు పెరిగే అవకాశం ఎక్కువగా ఉంది. దాల్చిన చెక్క మన ఆహారంలో చేర్చుకుంటే శరీరంలో ఇన్సులిన్ ప్రభావం చేరి రక్తంలో చక్కెర స్థాయిని అదుపులో ఉంచుతుంది.

దాల్చిన చెక్క పొడిని స్మూతీ, జ్యూస్‌లలో వేసుకున్నా మంచిదే.

దాల్చిన చెక్కలో ఉండే క్రోమియం ఆకలిని అదుపులో ఉంచుతుంది. శరీరంలో గ్లూకోజ్ స్థాయిల్ని న్యూట్రల్ చేసి బరువు తగ్గేందుకు సహాయపడుతుంది.

అయితే దాల్చిన చెక్కను ఎక్కువగా వాడకూడదు. దీన్నితక్కువ మోతాదులో తీసుకోవడం మంచిది. ఎక్కువగా తీసుకుంటే శరీరానికి వేడి చేస్తుంది. వేసవిలో దీన్ని వాడకపోవడమే బెటర్.

# అల్లం మోతాదుకి మించి తీసుకుంటే ఏమవుతుంది?



అల్లం. దీనితో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ఐతే అల్లంతో పాటు లవంగాలు వంటి ఇతర మూలికలను తీసుకుంటే రక్తస్రావం ప్రమాదాన్ని మరింత పెంచుతుందని నమ్ముతారు. అల్లం సైడ్ ఎఫెక్ట్ ఏంటో తెలుసుకుందాము.

అల్లం మోతాదుకి మించి తీసుకుంటే గుండెల్లో మంట రావచ్చు.

అల్లం ఎక్కువ మోతాదులో తీసుకుంటే విరేచనాలు అయ్యే అవకాశం ఉంది

అల్లం అధికంగా తీసుకుంటే జీర్ణ సమస్యలు తలెత్తుతాయి.

గర్భిణీలు అల్లం మోతాదుకి మించి తీసుకుంటే సమస్యలు తలెత్తే అవకాశం వుంది.

అల్లం ఎక్కువగా తింటే గ్యాస్, కడుపు ఉబ్బరం కలుగుతాయి.

రక్తంలో చక్కెర శాతాన్ని బాగా తగ్గించే గుణం అల్లంకి వుంది, కనుక అధిక మోతాదులో తీసుకోరాదు.

అల్లం అధికంగా తీసుకున్నవారిలో కొందరికి చర్మం, కళ్లకు సంబంధించిన సమస్యలు రావచ్చు.

# ఒక నెల మాంసం మానేస్తే శరీరంలో కనిపించే మార్పులేంటో తెలుసా



ఒక నెల పాటు మాంసాహారం మానేస్తే ఎన్నో ప్రయోజనాలు చేకూరుతాయని ఆరోగ్య నిపుణులు పేర్కొంటున్నారు. ఇలా చేయడం వల్ల మీ శరీరంలో వచ్చే మార్పుతో మీరే ఆశ్చర్యానికి కూడా గురవుతారని పేర్కొంటున్నారు. మాంసాహారాన్ని వదిలివేయడం వల్ల శరీరంలో చాలా పెద్ద మార్పులకు కారణమవుతుందని పలు అధ్యయనాల్లో సైతం తేలింది. ఇది మీ శరీరం లోపల నుంచి బయట వరకు ప్రభావవంతంగా కనిపిస్తుందని నిపుణులు సైతం పేర్కొంటున్నారు. అవేంటో తెలుసుకోండి.

**మీ రక్తపోటును మెరుగుపరుస్తుంది:** మాంసాహార ఆహారాలలో తరచుగా ఉప్పు ఎక్కువగా ఉంటుంది. దీని వలన రక్తపోటు పెరుగుతుంది. దీనిని కొంతకాలం మానేయడం వల్ల మీ రక్తపోటు మెరుగుపడుతుంది.

**కొలెస్ట్రాల్ స్థాయి తగ్గుతుంది:** నాన్-వెజిటేరియన్ ఫుడ్‌లో కొవ్వు ఎక్కువగా ఉంటుంది. దాని కారణంగా కొలెస్ట్రాల్ స్థాయి పెరుగుతుంది. ఒక నెల పాటు మాంసాహారం మానేయడం ద్వారా, మీ కొలెస్ట్రాల్ స్థాయి స్వయంచాలకంగా తగ్గుతుంది.

**బరువు తగ్గుతుంది:** శాఖాహారం ఆహారంలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. బరువు తగ్గడంలో సహాయపడుతుంది. అందుకే నెల రోజుల పాటు మాంసాహారం మానేయడం వల్ల బరువు తగ్గవచ్చు.

**ఆరోగ్యం మెరుగుపడుతుంది:** శాకాహార ఆహారంలో విటమిన్లు, ఖనిజాలు అధికంగా ఉంటాయి. ఇది చర్మాన్ని ఆరోగ్యవంతంగా చేస్తుంది. ఒక నెల పాటు మాంసాహారం మానేయడం ద్వారా, మీ చర్మం మెరుగు పడుతుంది.

**శక్తి స్థాయి మెరుగుపడుతుంది:** శాకాహార ఆహారంలో క్యాలరీ కంటెంట్ తక్కువగా ఉంటుంది. కానీ ఇది శక్తి వనరుగా పనిచేస్తుంది. ఒక నెల పాటు మాంసాహారాన్ని వదులుకోవడం ద్వారా మీ శక్తి స్థాయిలు మెరుగుపడతాయి. ఈ మార్పులే కాకుండా, మీ జీవనశైలిలోని అనేక ఇతర అంశాలలో మార్పులను గమనించవచ్చుంటున్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన పీతల గోవింద్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** శనివారం విశాఖ తూర్పు నియోజకవర్గం జీవీఎంసీ 22వ వార్డులో నివసిస్తున్న పీట్ల రవికుమార్ కొడుకు పీట్ల మణితేజ్‌కి గత కొద్దినెలలుగా డెంగ్యూ మలేరియా వలన ప్లేట్లెట్స్ డౌన్ అయ్యాయి, ఆరోగ్య చికిత్స కొరకు అత్యవసర పరిస్థితులు మెడికోవర్ హాస్పిటల్ చికిత్స చేసుకోవడం జరిగింది. ఆరోగ్యరీత్యా ఇబ్బందిగా ఉందని పీతలు గోవింద్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. వెంటనే ఎంవివి సత్యనారాయణ సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేయడం జరిగింది. 40 రోజుల తర్వాత నిన్న 22వ వార్డు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పీతల గోవింద్ చేతుల మీద కుటుంబ సభ్యులకు 40000 చెక్కును అందించడం జరిగింది. కుటుంబ సభ్యులు ఎం.వి.వి. సత్యనారాయణకి, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు.

## జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన ఏపీఎస్టి కమిషన్ సభ్యులు శంకర్ నాయక్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమీషన్ సభ్యులు వడిత్య శంకర్ నాయక్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తన రెండు రోజుల జిల్లా పర్యటనల విశేషాలు జిల్లా ఎస్పీకి వివరించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ బి.విజయభాస్కర్, సాంఘిక సంక్షేమ శాఖ డిడి అజయ్ బాబు, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి నాగ శిరీష తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గుడిమెట్ల రవిరెడ్డి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గుడిమెట్ల రవిరెడ్డిని నియమిస్తూ వైసిపి కేంద్ర కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది.

ఈ సందర్భంగా ఎండాడ లా కాలేజీ రోడ్‌లో గల పార్టీ కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షులు, డిసిసిబి చైర్మన్ కోలా గురువులు రవిరెడ్డిని అభినందించారు.

పార్టీ ఆవిర్భావం నుంచి అంకితభావంతో పనిచేసి, ఎంతో శ్రమించిన రవిరెడ్డి ప్రధాన కార్యదర్శిగా నియమితులవ్వటం అభినందనీయమని కోలా గురువులు పేర్కొన్నారు.

రవిరెడ్డి గతంలో పార్టీ ప్రచార కమిటీ జిల్లా కన్వీనర్ గాను, అరకు, పాడేరు నియోజకవర్గం పరిశీలకులుగాను, రాష్ట్ర అదనపు కార్యదర్శి గాను, విశాఖ జిల్లా పార్టీ కార్యాలయ పర్యవేక్షకుడిగాను పనిచేశారు. ఈ సందర్భంగా రవిరెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో పార్టీ విజయానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తనపై ఉంచిన బాధ్యతలను తూచా తప్పకుండా పాటిస్తానని అన్నారు. తనపై నమ్మకంతో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పదవీ బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, పార్టీ రీజనల్ కో ఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి, రాష్ట్ర మంత్రులు బొత్స సత్యనారాయణ, గుడివాడ అమర్నాథ్ లకు రవిరెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.

## వినియోగదారుల చట్టాల పై అవగాహన పెరగాలి




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం పురస్కరించుకుని కన్స్యూమర్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన, శిక్షణ కార్యక్రమం శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ ఫంక్షన్ హాల్లో జరిగింది.

జాతీయ అధ్యక్షుడు డాక్టర్ వికాస్ పాండే మాట్లాడుతూ, దేశంలోనూ, రాష్ట్రాల్లోనూ అనేక చట్టాలు ఉన్నప్పటికీ వినియోగదారులకి ఇప్పటికీ అన్యాయం జరుగుతూనే ఉంది. అందుకనే జాతీయ స్థాయిలో వినియోగదారుల తరపున తమ సంస్థ కన్స్యూమర్ రైట్స్ కౌన్సిల్ వారి యొక్క హక్కులను కాపాడుతూ, చట్టపరంగా వారికి జరుగుతున్న అన్యాయాలను, సమస్యలపై పరిష్కారానికి ప్రయత్నం చేస్తుంది. మోసపోయిన వినియోగ దారులు తరపున తాము కేసులు వేస్తామని స్పష్టం చేశారు.

జాతీయ స్థాయిలో సమావేశం నిర్వహించడం జరిగింది అన్నారు. ఈ సమావేశంలో ముఖ్యంగా వినియోగదారులకు వారి హక్కులు, బాధ్యతల గురించి అవగాహన కల్పించడం కోసం వివిధ ప్రభుత్వ శాఖల అధికారుల సమక్షంలో అవగాహన కార్యక్రమం నిర్వహించాము అన్నారు. పలువురు వక్తలు మాట్లాడుతూ, విశాఖపట్నంలో జాతీయ స్థాయిలో వినియోగదారుల హక్కులు బాధ్యతలు, వారి సమస్యలు పరిష్కరించుటకు కన్స్యూమర్ రైట్స్ కౌన్సిల్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ వికాస్ పాండే వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా వినియోగ దారులకు అవగాహన కల్పించడం చాలా ఆనందంగా ఉందని, అందుకు వారిని మనస్ఫూర్తిగా అభినందిస్తూ తమ మండలి తరఫునుండి వారికి సభ్యులకు అభినందనలు తెలియపరుస్తూ, మండలి తరఫున అన్ని విధాలుగా సహాయ సహకారాలను అందించడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో కన్స్యూమర్ రైట్స్ కౌన్సిల్ జాతీయ ఉపాధ్యక్షుడు పి.వి.జీ. విశ్వనాథ్, జాతీయ, రాష్ట్ర ప్రతినిధులు కేకే చాంద్ దుర్గారావు, చంద్రశేఖర్, పి.ఎస్ ప్రసాద్ రాజు, రాష్ట్ర కార్యదర్శి బి.ఎస్.బి.శంకర్, జీవరత్నం వెంకటలక్ష్మి, సాగర్, జీవన్, చంద్రమౌళి, కళ్యాణ్, జుగల్, శ్రీధర్, ఇక్బాల్, శ్రీనివాస్, ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం పలు అంశాల మీద శిక్షణ ఇచ్చారు.

## ఢిల్లీ సదస్సుకు ప్రొ.జేమ్స్ స్టీఫెన్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్ర విశ్వవిద్యాలయంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చైర్ ప్రొఫెసర్ ప్రొఫెసర్. ఎం. జేమ్స్ స్టీఫెన్, 15 మార్చి 2024న ఢిల్లీలో భారత ప్రభుత్వ సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ డాక్టర్ అంబేద్కర్ ఫౌండేషన్ సమీక్షా సమావేశానికి హాజరయ్యారు. న్యాయ మరియు సాధికారత శాఖ కార్యదర్శి సౌరబ్ గార్గ్, ఐ.ఎ.ఎస్., అదనపు కార్యదర్శి అమిత్ కుమార్ ఘోష్, ఐ.ఎ.ఎస్., జాయింట్ సెక్రటరీలు బిస్వరంజన్ సస్మాల్ మరియు రాధిక చక్రవర్తి మరియు దేశంలోని మొత్తం 24 మంది డాక్టర్ B.R. అంబేద్కర్ చైర్ ప్రొఫెసర్లు ఈ సమావేశానికి హాజరయ్యారు.

ప్రొఫెసర్ ఎం. జేమ్స్ స్టీఫెన్ ఆంధ్రా యూనివర్శిటీ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చైర్ ప్రొఫెసర్‌గా తమ కేంద్రంలో పరిశోధన కార్యకలాపాలు మరియు ఫలితాల వార్షిక నివేదికను సమర్పించారు. డిజిటల్ సాధికారత ద్వారా గ్రామీణ మరియు సామాజిక అభివృద్ధిని ప్రోత్సహించడమే తన లక్ష్యమని చెప్పారు. 2023-24 సంవత్సరానికి గాను డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చైర్, ఆంధ్రా యూనివర్సిటీ 07 అంతర్జాతీయ పేటెంట్లు మరియు 13 భారతీయ పేటెంట్లు, మొత్తం 20 పేటెంట్లను పొందింది, మెషిన్ లెర్నింగ్ మరియు కృత్రిమ మేధస్సు పద్ధతులను అభివృద్ధి చేయడంలో ఉద్దానం, శ్రీకాకుళంలో ప్రబలంగా ఉన్న క్రానిక్ కిడ్నీ వ్యాధిని గుర్తించడం మరియు బయోమెడికల్ చిత్రాల పునర్నిర్మాణం కోసం. సైన్స్ అండ్ టెక్నాలజీని ఉపయోగించి సామాజిక సమస్యలను ప్రస్తావిస్తూ అంతర్జాతీయ ఖ్యాతి ఉన్న జర్నల్స్‌లో చైర్ ద్వారా 06 పరిశోధనా పేపర్‌లను ప్రచురించిందని కూడా ఆయన వివరించారు.

విశాఖపట్నంలోని పెందుర్తి మండలంలో ఐదు గ్రామాలను దత్తత తీసుకుని ఆయా గ్రామాల్లో సోలార్ వీధి దీపాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తాను 14 ఫీల్డ్ విజిట్‌లు నిర్వహించానని, కాన్ఫరెన్స్, చర్చా వేదికలు మొదలైన 29 పబ్లిక్ ఎంగేజ్‌మెంట్ ఈవెంట్‌లను నిర్వహించానని చెప్పారు. ప్రొఫెసర్ ఎం. జేమ్స్ స్టీఫెన్ చైర్మన్ కార్యకలాపాల నివేదిక కాపీని కార్యదర్శి సౌరబ్ గార్గ్‌కి అందించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం అంబేద్కర్ చైర్ ద్వారా ప్రొఫెసర్ చేస్తున్న విశేష కృషిని సెక్రటరీ సౌరబ్ గార్గ్ మెచ్చుకున్నారు మరియు 'అత్యంత గొప్పతనం' అని ప్రశంసించారు. అడిషనల్ సెక్రటరీ అమిత్ కుమార్ ఘోష్, ముఖ్యంగా సికెడి (CKD) ప్రభావిత ఉద్దానంలోని అణగారిన గ్రామాల ప్రజల కోసం, ప్రొఫెసర్ ఎం.జేమ్స్ స్టీఫెన్ చేసిన పరిశోధన యొక్క వాల్యూమ్ మరియు నాణ్యతను ప్రశంసించారు. డా॥ బి.ఆర్.అంబేద్కర్ చైర్ (ఆంధ్రా యూనివర్సిటీ) అంచనాలకు మించి రాణిస్తున్నదని, డిజిటల్ టెక్నాలజీని ఉపయోగించి సామాజిక అభివృద్ధికి పరివర్తన శక్తిగా మారుతోందని వీరు అభిప్రాయం వ్యక్తం చేశారు.

## దేశీయ విత్తనాలతో కూరగాయలు పండిద్దాం






**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** దేశీయ విత్తనాలతో కూరగాయలు పండిద్దాం అని ఎయు సోషల్ వర్క్ డిపార్ట్మెంట్ హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ ప్రొఫెసర్ హరినాథ్ పిలుపునిచ్చారు. ఆంధ్రా యూనివర్సిటీ సోషల్ వర్క్ డిపార్ట్మెంట్‌లో గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ మన కూరగాయల తోట కార్యక్రమంలో భాగంగా కూరగాయలు, ఆకుకూరల విత్తనాలు విద్యార్థులు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రసాయన ఎరువులు, రసాయన క్రిమిసంహారకాలు వినియోగించకుండా సేంద్రీయ వ్యవసాయం చేయడం ఆరోగ్యకరం అన్నారు. అందుకే తాము విద్యార్థులు చేత తమ విభాగంలో గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ సహకారంతో కూరగాయలు, ఆకుకూరలు, పండ్ల జాతి మొక్కలు నాటించడం జరిగింది అన్నారు. ప్రతి ఒక్కరూ తమ వీలుని బట్టి తమ ఇంటి వద్ద కూరగాయలు, ఆకుకూరలు పండించు కోవాలని కోరారు. అలాగే ఎకో వైజాగ్ ను జయప్రదం చేయాలని, పర్యావరణహితంగా జీవించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సోషల్ వర్క్ విభాగం ప్రొఫెసర్లు, విద్యార్థులు, గ్రీన్ క్లైమేట్ టీం వ్యవస్థాపక కార్యదర్శి జే వి రత్నం తదితరులు మాట్లాడారు.

## పోలీసు సమస్యల పరిష్కారం కోసం గ్రీవెన్స్ కార్యక్రమం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లా పోలీసు కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్‌కు 9 మంది పోలీసు సిబ్బంది హాజరు అయి, వారి యొక్క అనారోగ్య, ఉద్యోగ, వ్యక్తిగత సమస్యలను జిల్లా ఎస్పీ కేవీ మురళీకృష్ణకు విన్నవించుకున్నారు. ఎస్పీ మురళీకృష్ణ వారి విన్నపములను పరిశీలించి, సానుకూలంగా స్పందించి, అర్హమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## ఆదర్శంగా దక్షిణం




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ దక్షిణ నియోజక వర్గం జనసేన ఎమ్మెల్యే అభ్యర్థిగా టికెట్ కేటాయించిన పవన్‌కళ్యాణ్‌కు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను అని వంశీ కృష్ణ శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆయన దక్షిణ నియోజక వర్గం 29 వార్డు జగదాంబా జంక్షన్‌లో శుక్రవారం ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, టీడీపీ, బీజేపీ, జన సేన పార్టీల ఉమ్మడి అభ్యర్థిగా నిలిచిన తనకు ప్రజలు మద్దతు ఇవ్వాలి అని కోరారు. తనకు దక్షిణ నియోజక వర్గం మీద సంపూర్ణ అవగాహన ఉందనీ, ఇక్కడి ప్రజలు ఒక అవకాశం ఇవ్వాలి అని కోరారు. ముందుగా 29 వార్డులో ప్రచారం ప్రారంభించాము అని తెలిపారు. తాను నాన్ లోకల్ కాదు అని స్పష్టం చేశారు. జనసేన నేత బొలిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ, విశాఖ దక్షిణ నియోజకవర్గంలో ప్రజలు వంశీకృష్ణ శ్రీనివాస్‌కి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఆయన దక్షిణ నియోజక వర్గం బాగా అభివృద్ధి చేస్తారు అని కొనియాడారు. రాష్ట్రంలో ప్రజలకు జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కు మద్దతు రాను రాను పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జన సేన దక్షిణ నియోజక వర్గం అధ్యక్షుడు శివరామ రెడ్డి, విశాఖ ఉత్తర సమన్వయ కర్త పసుపు లేటి ఉషా కిరణ్, అధిక సంఖ్యలో టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## దుర్గాలమ్మ అమ్మవారి దేవస్థానంలో అన్నదానం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ దక్షిణ నియోజకవర్గం 35వ వార్డులో స్వయం భుగా వెలిసిన శ్రీ శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి దేవస్థానంలో ఎప్పటిలాగే దాతల ఆర్థిక సహాయంతో జరిగిన నిత్య శుక్రవార అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీతంరాజు సుధాకర్, స్థానిక 35వ వార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు విచ్చేసి ప్రజలందరూ చల్లగా ఉండాలని, అమ్మవారి చల్లని దీవెనలు ప్రజలందరకి కూడా ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించి, తదనంతరం అమ్మవారికి నివేదించిన మహా అన్న ప్రసాదాన్ని భక్తులకు వారు స్వయంగా వడ్డించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు బత్తి మంగరాజు, ఇతర ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## 3,000 లీటర్ల బెల్లం పులుపును ధ్వంసం చేసిన సెబ్ పోలీసులు





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ సెబ్ జాయింట్ డైరెక్టర్ బి. విజయ భాస్కర్, ఎన్ఫోర్స్మెంట్ సూపరింటెండెంట్ జయసింహ చౌదరిలకు వచ్చిన ఇంటెలిజెన్స్ సమాచారం మేరకు అసిస్టెంట్ ఎన్ఫోర్స్మెంట్ సూపరింటెండెంట్ డి.శైలజ రాణి ఆధ్వర్యంలో అనకాపల్లి జిల్లా, పాయకరావుపేట సెబ్ స్టేషన్ పరిధిలో 4 కేసుల్లో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి, 3,000 లీటర్ల బెల్లం పులుపును ధ్వంసం చేసి, 30 లీటర్ల నాటుసారాను స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో పోలీసులు స్వాధీన పరుచుకున్నారు.

పాయకరావుపేట మండలంలోని వివిధ ప్రదేశాల్లో పాతపేట గ్రామ సమీపంలో అక్రమ నాటు సారా కలిగివున్న వ్యక్తిని అదుపులోనికి తీసుకొని 10 లీటర్లు, అరట్లకోట గ్రామ సమీపంలో ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకొని 20 లీటర్లు మొత్తం 30 లీటర్లు నాటుసారాను స్వాధీనం చేసుకుని, ధారకొండ ప్రాంతంలో నాటు సారా తయారీకి ఉపయోగపడే 3,000 లీటర్ల బెల్లం పులుపును ద స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో పోలీసులు ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా ఏ.ఈ.ఎస్ గ్రామస్తులతో మాట్లాడుతూ నాటు సారా నిర్మూలించేందుకు దాడులు నిర్వహిస్తామన్నారు. నాటు సారా తయారీ, అమ్మకం, అక్రమ రవాణా కు పాల్పడే వారిపై కఠినమైన చర్యలు తీసుకోబడుతుందని ఈ సందర్భంగా తెలిపారు. ఇటువంటి అసాంఘిక కార్యక్రమాల వలన గ్రామాలకు చెడ్డ పేరు వస్తుందని మరియు శాంతిభద్రత సమస్యలు ఏర్పడుతుందని తెలిపారు. ఎవరైనా ఇటువంటి అక్రమ కార్యకలాపాలు పాల్పడితే సమాచారం తెలియజేయాలని, అటువంటి వారి సమాచారం గోప్యంగా ఉంచబడుతుందన్నారు.

ఈ దాడులలో అనకాపల్లి ఏ.ఈ.ఎస్ డి.శైలజ రాణి తో పాటు డి.టి.ఎఫ్ ఇన్స్పెక్టర్ షేక్ మీరా సాహెబ్, పాయకరావుపేట సెబ్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎస్.ధర్మారావు, సెబ్ స్టేషన్ ఎస్సై పి.జాన్ ప్రసాద్, అనకాపల్లి సెబ్ డి.టి.ఎఫ్ ఎస్సై పి.శాంతిలక్ష్మి, ఎలమంచిలి సెబ్ స్టేషన్ ఎస్సై ఎ.శ్రావణ్ కుమార్ మరియు సిబ్బంది ఈ దాడుల్లో పాల్గొన్నారు.

## ఈవీఎం స్ట్రాంగ్ రూమ్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి, ఎస్పీ కార్యాలయం పక్కన గల ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్స్ భద్రపరచిన స్ట్రాంగ్ రూమ్ (గొడౌన్)ను శుక్రవారం జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి మరియు జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ, వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షములో తనిఖీ చేశారు. నెలవారి తనిఖీలో భాగంగా ఆ ప్రాంతాన్ని, సీల్‌ను, సి.సి.టీవీల పుటేజ్ ల ను తనిఖీ చేశారు. అనంతరం ఈవీఎం గోడౌన్ పక్కన ఉన్న ఫ్యూచర్ వరల్డ్ స్కూల్ మొదటి రెండు అంతస్తుల్లో ఏర్పాటు చేస్తున్న స్ట్రాంగ్ రూమ్స్ మరియు కౌంటింగ్ కేంద్రాల ఏర్పాట్లను పరిశీలించి ఉర్పట్ల పురోగతిని పంచాయితీరాజ్ ఎస్ఈ వీరన్న నాయుడుని అడిగి తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ బి.విజయ భాస్కర్, డిఆర్ఓ దయానిధి, అనకాపల్లి ఆర్డిఓ చిన్నికృష్ణ, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ డి.రామ్మూర్తి, రాజకీయ పార్టీల ప్రతినిధులు గొర్లె సూరిబాబు(వైసిపి), బొలిసెట్టి శ్రీనివాసరావు (టిడిపి), అల్లు రాజు (సిపిఐఎం), డి.నాగేశ్వరరావు(బిజెపి) తదితరులు పాల్గొన్నారు.

# 2024 ఎన్నికల్లో పోటీ చేసే వైకాపా ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థుల జాబితా విడుదల

## జిల్లాల వారీగా వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థుల జాబితా

**కడప**
జమ్మలమడుగు - సుధీర్ రెడ్డి
ప్రొద్దుటూరు - రాచమల్లు శివప్రసాద్ రెడ్డి
మైదుకూరు - శెట్టిపల్లి రఘురాం రెడ్డి
కమలాపురం - పోచంరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి
బద్వేలు - గొంతోటి వెంకటసుబ్బయ్య
కడప - అంజద్ బాషా సాహెబ్ బేపరి
పులివెందుల - వైఎస్ జగన్ మోహన్ రెడ్డి
రాజంపేట - ఆకేపాటి అమర్‌నాథ్ రెడ్డి
కోడూరు - కోరుముట్ల శ్రీనివాస్
రాయచోటి - గడికోట శ్రీకాంత్ రెడ్డి

**చిత్తూరు**
కుప్పం -
నగిరి - ఆర్కే రోజా
చంద్రగిరి - చెవిరెడ్డి మోహిత్ రెడ్డి
చిత్తూరు - మెట్టపల్లి చంద్ర
పూతలపట్టు - మూతిరేవుల సునీల్ కుమార్
గంగాధర్ నెల్లూరు (ఎస్సీ) - కల్లత్తూర్ కృపాలక్ష్మి
పలమనేరు - ఎన్. వెంకటయ్య గౌడ
పీలేరు - చింతల రామచంద్రారెడ్డి
మదనపల్లె - నిస్సార్ అహ్మద్
తంబాళపల్లె - పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి
పుంగనూరు - పి. రామచంద్రారెడ్డి
తిరుపతి - భూమన అభినయ్ రెడ్డి
శ్రీకాళహస్తి - బియ్యపు మధుసూధన్ రెడ్డి
సత్యవేడు (ఎస్సీ) - నూకతోటి రాజేశ్

**అనంతపురం**
తాడిపత్రి - కేతిరెడ్డి పెద్దారెడ్డి
అనంతపురం అర్బన్ - అనంత వెంకటరామిరెడ్డి
కళ్యాణదుర్గం - తలారి రంగయ్య
రాయదుర్గం - మెట్టు గోవిందరెడ్డి
సింగనమల (ఎస్సీ) - ఎం.వీరాంజనేయులు
గుంతకల్లు - యల్లారెడ్డి గారి వెంకటరామి రెడ్డి
ఉరవకొండ - వై. విశ్వేశ్వర రెడ్డి
హిందూపురం - కె. ఇక్బాల్ అహ్మద్ ఖాన్
రాప్తాడు - తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి
పెనుకొండ - కెవి ఉషా శ్రీచరణ్
ధర్మవరం - కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి
మడకశిర (ఎస్సీ) - ఈర లక్కప్ప
కదిరి - బీఎస్ మక్బూల్ అహ్మద్
పుట్టపర్తి - దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి

**కర్నూలు**
ఆదోని - వై. సాయిప్రసాద్ రెడ్డి
కర్నూలు - ఏఎండీ ఇంతియాజ్ (రిటైర్డ్ ఐఏఎస్)
ఎమ్మిగనూరు - బుట్టా రేణుక
పత్తికొండ - కె. శ్రీదేవి
ఆలూరు - బూసినె విరూపాక్షి
మంత్రాలయం - వై. బాలనాగి రెడ్డి
కొడుమూరు (ఎస్సీ) - డాక్టర్ సతీశ్
నంద్యాల - శిల్పా రవిచంద్రారెడ్డి
ఆళ్లగడ్డ - గంగుల బిజేంద్రనాథ్ రెడ్డి
బనగానపల్లె - కాటసాని రామిరెడ్డి
శ్రీశైలం - శిల్పా చక్రపాణి రెడ్డి
పాణ్యం - కాటసాని రామ భూపాల్ రెడ్డి
డోన్ - బుగ్గన రాజేంద్రనాథ్
నందికొట్కూరు (ఎస్సీ) - డాక్టర్ సుధీర్ దారా

**నెల్లూరు**
కావలి - రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి
నెల్లూరు సిటీ - ఎండీ ఖలీల్ అహ్మద్
ఉదయగిరి - చంద్రశేఖర్ రెడ్డి మేకపాటి
కోవూరు - నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి
నెల్లూరు రూరల్ - ఆదాల ప్రభాకర్ రెడడి
ఆత్మకూరు - మేకపాటి
వెంకటగిరి -
గూడూరు (ఎస్సీ) - మేరిగ మురళీధర్
సర్వేపల్లి - కాకాని గోవర్ధన్ రెడ్డి
సూళ్లూరుపేట (ఎస్సీ) - సంజీవయ్య కిలివేటి

**ప్రకాశం**
చీరాల - కరణం వెంకటేశ్
పర్చూరు - ఎడం బాలాజీ
సంతనూతలపాడు - మేరుగు నాగార్జున
అద్దంకి - పాణెం చిన హనిమి రెడ్డి
కందుకూరు - బుర్రా మధుసూదన్ యాదవ్
కొండెపి - ఆదిమూలపు సురేష్
ఒంగోలు - బాలినేని శ్రీనివాసరెడ్డి (వాసు)
దర్శి - బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి
మార్కాపురం - అన్నా రాంబాబు
కనిగిరి - దాడెద్ల నారాయణ యాదవ్
యర్రగొండపాలెం - తాటపర్తి చంద్రశేఖర్
గిద్దలూరు - కొండూరు నాగార్జున రెడ్డి

**గుంటూరు**
వేమూరు - వరికూటి అశోక్ బాబు
బాపట్ల - కోన రఘుపతి
మంగళగిరి - మురుగుడు లావణ్య
పొన్నూరు - అంబటి మురళి
తాడికొండ - మేకతోటి సుచరిత
గుంటూరు వెస్ట్ - విడదల రజినీ
తెనాలి - అన్నాబత్తుని శివకుమార్
ప్రత్తిపాడు - మేకతోటి సుచరిత
గుంటూరు ఈస్ట్ - షేక్ నూరి ఫాతిమా
పెద్దకూరపాడు - నంబూరి శంకర్ రావు
చిలకలూరిపేట - కావేటి శివ నాగ మనోహర్ నాయుడు
సత్తెనపల్లి - అంబటి రాంబాబు
వినుకొండ - బోల్ల బ్రహ్మనాయుడు
నరసరావుపేట - గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి
మాచర్ల - పిన్నెల్లి రామకృష్ణారెడ్డి
గురజాల - కాసు మహేశ్ రెడ్డి
రేపల్లె - డాక్టర్ ఈవూరు గణేశ్

**కృష్ణా**
నూజివీడు - మేకా వెంకట ప్రతాప్ అప్పారావు
కైకలూరు -దూలం నాగేశ్వరరావు
గన్నవరం - వల్లభనేని వంశీ
పెనమలూరు - జోగి రమేశ్
పెడన - ఉప్పల రమేశ్
మచిలీపట్నం - పేర్ని వెంకట సాయి కృష్ణమూర్తి (కిట్టు)
అవనిగడ్డ - సింహాద్రి రమేశ్ బాబు
పామర్రు - కైలి అనిల్ కుమార్
గుడివాడ - కొడాలి శ్రీ వేంకటేశ్వరరావు (నాని)
విజయవాడ ఈస్ట్ - దేవినేని అవినాశ్
నందిగామ - మొండితోక జగన్మోహన్ రెడ్డి
జగ్గయ్యపేట - సామినేని ఉదయభాను
విజయవాడ సెంట్రల్ - వెల్లంపల్లి శ్రీనివాస రావు
మైలవరం - నర్నాల తిరుపతి యాదవ్
విజయవాడ వెస్ట్ - షేక్ ఆసిఫ్
తిరువూరు - నల్లగట్ల స్వామిదాస్

**పశ్చిమ గోదావరి**
దెందులూరు - కొటారు అబ్బయ్య చౌదరి
ఏలూరు - ఆళ్ల కాళి కృష్ణ శ్రీనివాస్(నాని)
చింతలపూడి(ఎస్సీ )- కంభం విజయరాజు
ఉంగటూరు - పుప్పాల శ్రీనివాసరావు
పోలవరం(ఎస్టీ) - తెల్లం రాజ్యలక్ష్మి
ఉండి - పీవీఎల్ నరసింహరాజు
తణుకు - కారుమూరి వెంకటనాగేశ్వరరావు
పాలకొల్లు - గూడల శ్రీహరి గోపాల రావు
భీమవరం - గ్రంధి శ్రీనివాస్
ఆచంట - చెరుకువాడ శ్రీరంగనాథ రాజు
తాడేపల్లిగూడెం - కొట్టు సత్యనారాయణ
నరసాపురం - ముదునూరి నాగరాజు వర ప్రసాద్ రాజు
నిడదవోలు - జీఎస్ నాయుడు
కొవ్వూరు(ఎస్సీ) - తలారి వెంకట్రావు
గోపాలపురం(ఎస్సీ) - తానేటి వనిత

**తూర్పు గోదావరి**
మండపేట - తోట త్రిమూర్తులు
రామచంద్రాపురం - పిల్లి సూర్య ప్రకాశ్
గన్నవరం(ఎస్సీ) - విప్పర్తి వేణుగోపాల్
కొత్తపేట - చిర్ల జగ్గిరెడ్డి
అమలాపురం(ఎస్సీ) - విశ్వరూప్ పినిపే
ముమ్మిడివరం - పొన్నాడ వెంకట సతీష్‌కుమార్
రాజోలు(ఎస్సీ) - గొల్లపల్లి సూర్యారావు
రంపచోడవరం(ఎస్టీ) - నాగులపల్లి ధనలక్ష్మి
కాకినాడ సిటీ - ద్వారపూడి చంద్రశేఖర్ రెడ్డి
పెద్దాపురం - దావులూరి దొరబాబు
కాకినాడ రూరల్ - కురసాల కన్నబాబు
ప్రత్తిపాడు - వరుపుల సుబ్బారావు
పిఠాపురం - వంగా గీత
జగ్గంపేట - తోట నరసింహం
తుని - రామలింగేశ్వరరావు దాడిశెట్టి
రాజమహేంద్రవరం సిటీ - మార్గాని భరత్
రాజానగరం - జక్కంపూడి రాజా
రాజమహేంద్రవరం రూరల్ - చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ
అనపర్తి - డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి

**విశాఖపట్నం**
పెందుర్తి - అదీప్ రాజ్
యలమంచిలి - ఉప్పలపాటి వెంకట రమణమూర్తి రాజు (కన్నబాబు రాజు)
నర్సీపట్నం - పెట్ల ఉమాశంకర్ గణేశ్
చోడవరం - ధర్మశ్రీ కరణం
మాడుగుల - బూడి ముత్యాల నాయుడు
పాయకరావుపేట(ఎస్సీ) - కంబాల జోగులు
పాడేరు(ఎస్టీ) - మత్స్యరాస విశ్వేశ్వర రాజు
అరకు లోయ(ఎస్టీ) - రేగం మత్స్యలింగం
విశాఖ ఈస్ట్ - ఎంవీవీ సత్యనారాయణ
విశాఖ వెస్ట్ - ఆడారి ఆనంద్
విశాఖ సౌత్ - వాసుపల్లి గణేశ్
విశాఖ నార్త్ - కేకే రాజు
గాజువాక - గుడివాడ అమర్‌నాథ్
భీమిలి - ముత్తంశెట్టి శ్రీనివాస రావు (అవంతి శ్రీనివాస్)
అనకాపల్లి - మలసాల భరత్ కుమార్

**విజయనగరం**
పార్వతీపురం - అలజంగి జోగారావు
సాలూరు - పీడిక రాజన్న దొర
కురుపాం - పాముల పుష్పశ్రీ వాణి
ఎస్ కోట - కదుబండి శ్రీనివాస రావు
విజయనగరం - కోలగంట్ల వీరభద్రస్వామి
నెల్లిమర్ల - బడుకొండ అప్పలనాయుడు
బొబ్బిలి - శంబంగి చిన్నప్పలనాయుడు
చీపురపల్లి - బొత్స సత్యన్నారాయణ
గజపతినగరం - బొత్స అప్పలనర్సయ్య

**శ్రీకాకుళం**
పాలకొండ - విశ్వసరాయి కళావతి
శ్రీకాకుళం - ధర్మాన ప్రసాదరావు
నరసన్నపేట - ధర్మాన కృష్ణదాస్
టెక్కలి -దువ్వాడ శ్రీనివాస్
ఆముదాలవలస - తమ్మినేని సీతారాం
పాతపట్నం - రెడ్డి శాంతి
పలాస - సీదిరి అప్పలరాజు
ఇచ్చాపురం -పిరియా విజయ
రాజాం - తాలె రాజేశ్
ఎచ్చెర్ల - గొర్లె కిరణ్ కుమార్

# ముఖ్యమంత్రి సహాయ నిధితో బాధితులకు ఆర్థిక భరోసా



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రమాద బాధితులకు ఎల్లప్పుడూ ఏపీ సీఎంజగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అండగా ఉంటుందని పార్లమెంట్ సభ్యులు, తూర్పు నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త ఎం.వి.వి సత్యనారాయణ అన్నారు. ఈ మేరకు 11, 22, 23 వార్డులలో అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్న పలువురికి ముఖ్యమంత్రి సహాయ నిధిని ఎం.వి.వి సత్యనారాయణ విశాఖ లైసన్స్ బే కాలనీలో అందజేశారు.

23వ వార్డ్‌కు సంబందించి స్థానిక జీవీఎంసీ 23వ వార్డు పి & టి కాలనీ, మద్దిలపాలెం ప్రాంతంలో పాలెం కౌశిక్ (11) అనారోగ్య రీత్యా అసుపత్రిలో చికిత్స పొందుతున్న నేపథ్యంలో 10,000 వేల రూల ముఖ్యమంత్రి సహా నిధి ఎం.వి.వి సత్యనారాయణ అందజేశారు.

11వ వార్డ్‌లో స్థానిక జీవీఎంసీ 11వ వార్డు ఆరిలోవ బాలాజీ నగర్ ప్రాంతానికి చెందిన గేది భానుశ్రీ (22) అనారోగ్య రీత్యా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నేపథ్యంలో 38 వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధిని ఎం.వి.వి సత్యనారాయణ అందజేశారు.

22వ వార్డ్‌లో స్థానిక జివిఎంసి 22వ వార్డు శివాజీ పాలెం ప్రాంతానికి చెందిన పి. మనీత్ తేజ్ (13) ఆస్పత్రిలో చికిత్స పొందిన నేపథ్యంలో 40 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఎం.వి.వి సత్యనారాయణ అందజేశారు.

22వ వార్డ్‌లో స్థానిక జివిఎంసి 22వ వార్డు మంగాపురం కాలనీ ప్రాంతానికి చెందిన నీలాపు మురళి (45) ఆస్పత్రిలో చికిత్స పొందిన నేపథ్యం లో 65వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఎం.వి.వి సత్యనారాయణ అందజేశారు.

ఈ సందర్భంగా ఎం.వి.వి మాట్లాడుతూ పేద వర్గాలకు ఆర్థిక భరోసా కల్పించేలా ముఖ్యమంత్రి సహాయనిధి తోడ్పాటు అందిస్తోందని అన్నారు. ఆరోగ్యశ్రీ జాబితాలో లేని వ్యాధులకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఈ సందర్భంగా క్షతగాత్రుల కుటుంబ సభ్యుల యోగక్షేమాలను అడిగి తెలుసుకొని అధైర్య పడవద్దని ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

కార్యక్రమంలో పార్టీ శ్రేణులు మహిళలు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# పదో తరగతి విద్యార్థులు ట్రాఫిక్‌లో చిక్కుకోకుండా చూడండి

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఈ నెల 18 నుండి 30 వరకు రాష్ట్ర వ్యాప్తంగా జరగనున్న పదో తరగతి పరీక్షా కేంద్రాలకు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా సునాయాసంగా చేరుకునే విధంగా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని అనకాపల్లి జిల్లాతో పాటు రాష్ట్రంలోని అన్ని జిల్లాల పోలీసు అధికారులకు కమిషన్ చైర్ పర్సన్ కేసలి అప్పారావు అధ్యక్షతన ఇప్పటికే ఆదేశాలు జారీ చేసినట్టు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం అన్నారు.

శనివారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో వేలాది మంది వ్రాయనున్న ఈ పరీక్షల్లో తల్లిదండ్రులతో ద్విచక్ర వాహనాలు, కార్లు ద్వారా పరీక్ష కేంద్రాలకు వెళ్ళేముందు కేసులు బుక్ చేయడం, ఆకస్మికంగా పోలీసులు ఆపడం వంటి చర్యలు చేపట్టొద్దని సూచించామని అన్నారు.

ఏ ఒక్క విద్యార్థి ట్రాఫిక్ ఇబ్బందులతో పరీక్షలు వ్రాయలేక పోయారన్న మీమాంస తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అన్నారు. జిల్లాలో ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికలతో అడుగులు వేయాలని సీతారాం సూచించారు.

# సైనిక్ స్కూలు ర్యాంకులు సాధించిన ఎయిమ్స్ కోచింగ్ సెంటర్ విద్యార్థులు



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా పరవాడ మండలం తానం గ్రామంలో పోటీ పరీక్షల నిమిత్తం గ్రామీణ విద్యార్థుల ప్రతిభను వెలికి తీసే ఉద్దేశంతో స్థాపించిన ఎయిమ్స్ నవోదయ, సైనిక్ స్కూల్ కోచింగ్ సెంటర్ విద్యార్థులు అయిన వెంకటాపురం గ్రామానికి చెందిన చెందిన రేబాక పార్థివ్, తానం గ్రామానికి చెందిన కట్టాతేజ, కట్టా సురేంద్ర కిరణ్ మౌళి 9వ తరగతికి గాను, ఎండ షణ్ముఖ శివప్రియ ఆరవ తరగతికి గాను సైనిక స్కూల్ ఆల్ ఇండియా ర్యాంకులు సాధించారని ఎయిమ్స్ కోచింగ్ సెంటర్ వ్యవస్థాపకుడు వర్రి చంద్రశేఖర్ (బీఎస్సీ, ఎంబీఏ) తెలియపరిచారు. కోచింగ్ సెంటర్ ప్రారంభించిన అతి తక్కువ సమయంలోనే 6 విద్యార్థుల్లో 4 విద్యార్థులు సైనిక్ స్కూల్ ఎంట్రన్స్ పరీక్షలో ఆల్ ఇండియా ర్యాంకులతో అర్హత సాధించినందుకు గర్వకారణంగా ఉందని శేఖర్ అన్నారు. ఈ ఎయిమ్స్ కోచింగ్ సెంటర్ సేవలను రాబోవు కాలంలో మరింత విస్తరింపచేసి పేద మధ్యతరగతి విద్యార్థులు నవోదయ, సైనిక పాఠశాలలో అర్హత సాధించే విధంగా ప్రయత్నం చేస్తానని చంద్రశేఖర్ తెలియపరిచారు సైనిక స్కూల్‌కు అర్హత సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

# అమరజీవి పొట్టి శ్రీరాములకు ఘన నివాళులు




**విజయనగరం:** ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం తన ప్రాణాలు సైతం త్యాగం చేసిన మహనీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు అని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి పేర్కొన్నారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా పొట్టి శ్రీరాములు చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అవతరణకు పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం కృషి ఎనలేనిదన్నారు.

పొట్టి శ్రీరాములు గాంధీ మార్గంలో నడిచి అనేక ఉద్యమాలలో ప్రముఖపాత్ర వహించి స్వాతంత్ర్య సమరయోధునిగా గుర్తింపబడ్డారని తెలిపారు. వీరి జీవితం అందరికీ ఆదర్శం అని అన్నారు.

ఈ కార్యక్రమంలో డిఆర్ఓ అనిత, బిసి సంక్షేమ శాఖ అధికారి కిడా రి సందీప్, డీఈ ఓ ప్రేమకుమార్, కలెక్టరేట్, బిసి సంక్షేమ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సత్యసాయి సేవా సమితి వారి ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖపట్నం జిల్లా రైల్వే ఏరియా శ్రీ సత్యసాయి సేవా సమితి వారు శ్రీ సత్యసాయి ఉజ్వల్ జీవన్ పథకం ద్వారా EAMCET/NEET/POLYCET పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల కొరకు ఉచిత శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు.

ఈ ఉచిత శిక్షణా తరగతులు EAMCET/NEET వారికి మార్చి 24 నుంచి POLYCET వారికి ఏప్రిల్ 1నుంచి అక్కయ్యపాలెం హైవే పక్కన ఉన్నటు వంటి శ్రీ సత్య సాయి మందిరంలో (సాయి సౌదా) ప్రారంభమగునని తెలియజేశారు. కావున 17/3/ 24 నుంచి ఈ క్రింద తెలిపిన లింకు ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలియజేశారు

https://tinyurl.com/ms3cjrj3

విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరుతున్నారు. ఈ శిక్షణా తరగతులు 2014 నుంచి విజయవంతంగా నిర్వహిస్తున్నారు.

# సినిమాల్లో హీరో అయితే ఎవరికి గొప్ప? నేను రాజకీయాల్లో హీరోని: ముద్రగడ



కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం సీఎం జగన్ సమక్షంలో వైసీపీలో చేరిన సంగతి తెలిసిందే. అయితే, సోషల్ మీడియాలో తనపై వస్తున్న విమర్శల పట్ల ఆయన తీవ్రంగా స్పందించారు. తనను ఉద్దేశించి రకరకాల పోస్టులు పెడుతుండడం బాధాకరమని పేర్కొన్నారు.

తాను రాజకీయాల్లోకి రావడానికి కాపులు కారణం కాదని అన్నారు. రాజకీయాల్లోకి రావడానికి తాను ఎవరి అనుమతి తీసుకోవాల్సిన అవసరంలేదని ముద్రగడ స్పష్టం చేశారు. రాజకీయాల్లోకి రావడం నా ఇష్టం అంటూ తీవ్ర స్వరంతో వ్యాఖ్యానించారు.

"మొలతాడు లేనోడు, లాగు లేనోడు నాకు రాజకీయ పాఠాలు చెబుతున్నారు. అది చాలా తప్పు. నేను మా ప్రత్తిపాడు నియోజకవర్గ ప్రజల భిక్షతో రాజకీయాల్లోకి వచ్చాను. వారి భిక్షతోనే ఎదిగాను. ఎన్నో ఉద్యమాలు చేశానంటే అది వారి భిక్ష వల్లే.

కాపుల కోసం ఉద్యమాలు చేశాను, దళితుల కోసం ఉద్యమాలు చేశాను. నా వర్గాన్ని, నా మనుషులను కాపాడుకోవడం కోసం ఏదైనా చేస్తాను. అక్కడ కులం కాదు, నా వర్గం ముఖ్యం. నాపై రకరకాల పోస్టులు తెలిసీ తెలియక పెడుతున్నారు. వారు సినిమాల్లో హీరో అవ్వొచ్చు. కానీ నేను రాజకీయాల్లో హీరోని. అంత పెద్ద హీరో కాకపోయినా చిన్న హీరోని.

ముద్రగడ ముఖ్యమంత్రి వద్దకు ఎందుకు వెళ్లాడు? మా నాయకుడి వద్దకు ఎందుకు రాలేదు? అని కామెంట్లు పెడుతున్నారు. ముఖ్యమంత్రి కుటుంబానికి ఓ చరిత్ర ఉంది. వాళ్ల నాన్న వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారు ఎమ్మెల్యేగా, ఎంపీగా, మంత్రిగా, ముఖ్యమంత్రిగా చేశారు. జగన్ ఎమ్మెల్యేగా, ఎంపీగా చేశారు. ఇప్పుడు ముఖ్యమంత్రిగా కొనసాగుతున్నారు.

మిథున్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, వంగా గీత, కన్నబాబు వంటి పెద్దలను నా వద్దకు పంపించి నన్ను పార్టీలోకి ఆహ్వానించారు. అందుకు నేను సంతోషంగా అంగీకరించాను. వస్తాను అని చెప్పాను. వెళ్లాను. అయినా గానీ మా నాయకుడి వద్దకు ఎందుకు రావని ప్రశ్నిస్తున్నారు. ఏమిటి ఆయన గొప్ప? ఆయన సినిమా ఫీల్డ్‌లో గొప్పవాడు అవ్వొచ్చు. రాజకీయాల్లో నేను గొప్పవాడ్ని" అంటూ ముద్రగడ పద్మనాభం ధ్వజమెత్తారు.

# గాజువాకకు గుడివాడ అమర్నాథ్



గాజువాక, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్‌కు గాజువాక అసెంబ్లీ నియోజకవర్గం స్థానాన్ని కేటాయిస్తూ పార్టీ అధిష్టానం శనివారం అధికారికంగా ప్రకటించింది. ప్రస్తుతం అనకాపల్లి నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న అమర్నాథ్‌ను గాజువాక నుంచి పోటీ చేయవలసిందిగా పార్టీ అధిష్టానం ఆదేశించిన సంగతి తెలిసిందే. దీనికి సంబంధించి అధికారిక ప్రకటన రావడంతో గాజువాకలోని వైసిపి శ్రేణుల్లో నూతన ఉత్సాహం నెలకొంది. గాజువాక లోని వివిధ ప్రాంతాల నుంచి పార్టీ నాయకులు, గుడివాడ అభిమానులు పెద్ద ఎత్తున మిందిలోని అమర్నాథ్ నివాసానికి వచ్చి అభినందనలు తెలియజేశారు. అమర్నాథ్ విజయానికి తాము పనిచేస్తామని భరోసా ఇచ్చారు.

**అమర్నాథ్ గాజువాకకు పాత కాపే**

గుడివాడ అమర్నాథ్ గాజువాక నియోజకవర్గానికి సుపరిచితుడే. ఉమ్మడి పెందుర్తి నియోజకవర్గంలో గాజువాక కూడా ఒక భాగంగా ఉండేది. 1978లో అమర్నాథ్ తాత గుడివాడ అప్పన్న పెందుర్తి నియోజకవర్గం నుంచి మొట్టమొదటి ఎమ్మెల్యేగా పనిచేశారు. 1989లో అమర్నాథ్ తండ్రి గురునాధరావు ఎమ్మెల్యేగా ఇదే నియోజకవర్గం నుంచి విజయం సాధించారు. అప్పట్లోనే వీరిద్దరికీ గాజువాక ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఇప్పుడు కూడా గుడివాడ కుటుంబానికి తమ అండదండలు ఉంటాయంటూ గాజువాక ప్రజలు చెప్పుకొస్తున్నారు.

**జగన్మోహన్ రెడ్డి నమ్మకాన్ని వమ్ము చేయను**

ఈ సందర్భంగా గుడివాడ అమర్నాథ్ మీడియాతో మాట్లాడుతూ తన మీద ఎంతో నమ్మకంతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గాజువాక నియోజ కవర్గ అభ్యర్థిగా తనను నియమించారని ఆయనకు తనపై ఉన్న నమ్మకాన్ని వమ్ము చేయనని చెప్పారు. ఈరోజు ప్రకటించిన 175 అసెంబ్లీ నియోజకవర్గాలు 25 పార్లమెంటు నియోజకవర్గం సంబంధించిన అభ్యర్థుల వివరాలను చూస్తే బీసీ ఎస్సీ ఎస్టీ, మైనార్టీలకు ఆయన పెద్దపీట వేశారు అన్నది అర్థమవుతుందని చెప్పారు. ఈ సామాజిక వర్గాలకు న్యాయం చేస్తానని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మాట ఇచ్చి, దానిని నిజం చేశారని అమర్నాథ్ వెల్లడించారు. బీసీలను తెలుగుదేశం పార్టీ బిజినెస్ క్లాస్ గా చూసిందని, జగన్మోహన్ రెడ్డి బీసీలను బ్యాక్ బోన్ క్లాస్‌గా చూసి వారికి పెద్దపీట వేసిందని అమర్నాథ్ చెప్పారు.

# చిన్నారులకు,మహిళలకు హ్యూమన్ పాపిలోమా వైరస్ టీకాలు



నక్కపల్లి, (విశాఖ సమాచారమ్): పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలంలో మానవసేవ స్వచ్ఛంద సేవా సంస్థ మరియు దిగుమర్తి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం వేంపాడు హైస్కూలులో హ్యూమన్ పాపిల్లోమా వైరస్ టీకాలు నిర్వహించినట్లు సమన్వయకర్త పెదరామభద్రపురం హైస్కూలు ప్రధానోపాధ్యాయులు కోడి శ్రీనివాసరావు తెలిపారు పాఠశాలలో 380 మంది విద్యార్థులకు 285 మంది మహిళలకు ప్రముఖ వైద్యనిపుణులు డా॥ దిగుమర్తి రఘునాధరావు, క్యాన్సర్ వ్యాధి నిపుణులు, డా॥ లీల, డా॥ ప్రియాంక, డా॥ శ్రీనివాసరెడ్డిలు ఈ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. వారిలో 184 నమూనాలను సేకరించారు.

మూడు డోసలలో ఈ పరీక్షలు నిర్వహిస్తారన్నారు.రెండవ డోస్ మే 17న నిర్వహిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఎమ్.నరశింగరావు, పి.డి.వి. రాంకుమార్. నాయక్‌లు ఉన్నారు.

# ప్రజాస్వామ్యంలో అతిపెద్ద పండుగ వచ్చేసింది

కేంద్ర ఎన్నికల సంఘం నేడు లోక్ సభ, నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు, వివిధ రాష్ట్రాల్లో 26 ఉప ఎన్నికలకు షెడ్యూల్ ప్రకటించింది. దీనిపై ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. ప్రజాస్వామ్యంలో అతి పెద్ద పండుగ వచ్చేసిందని పేర్కొన్నారు. లోక్ సభ ఎన్నికలు-2024 తేదీలను ఈసీ ప్రకటించిందని తెలిపారు. బీజేపీ-ఎన్డీయే కూటమి ఎన్నికలకు సర్వసన్నద్ధంగా ఉందని మోదీ సమరశంఖం పూరించారు. తాము అందించిన సుపరిపాలన, వివిధ రంగాలకు తాము అందించిన సేవల ఆధారంగా ప్రజల వద్దకు వెళ్లి ఓట్లు అడుగుతామని వివరించారు.

**ప్రజలు ఆ దరిద్రగొట్టు పాలన వదిలించుకున్నారు.**

పదేళ్ల కిందట, మేం ప్రభుత్వం ఏర్పాటు చేయకముందు ఇండియా కూటమి చేతిలో తాము మోసపోయామని భావించిన ప్రజలు, ఆ కూటమి దరిద్రగొట్టు పాలనకు చరమగీతం పాడారు. ఫలానా రంగంలో స్కాం జరగలేదు అనకుండా, ప్రతి ఒక్క రంగంలోనూ కుంభకోణాలకు పాల్పడ్డారు. తమ అనారోగ్యకర ప్రభుత్వ విధానాలతో దేశాన్ని భ్రష్టు పట్టించారు. దాంతో అంతర్జాతీయ సమాజం కూడా భారత్ ను దూరంగా ఉంచింది. ఆ తర్వాత ఏం జరిగిందో మీకు తెలుసు. బీజేపీ నాయకత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం రావడం, దేశం అద్భుతమైన మలుపు తీసుకుంది.

**చిత్తశుద్ధి ఉన్న ప్రభుత్వం ఏం చేయగలదో నిరూపించాం**

140 కోట్ల మంది ప్రజలతో పరిపుష్టమైన దేశం అభివృద్ధి పరంగా కొత్త రికార్డులు సృష్టిస్తోంది. మనం ప్రపంచంలోనే ఐదో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించాం. కోట్లాది మంది ప్రజలు దారిద్ర్యం నుంచి విముక్తి పొందారు. మా పథకాలు దేశంలోని అన్ని ప్రాంతాలకు అందుతున్నాయి. అన్ని వర్గాలను సంతృప్తి పరచడం గొప్ప ఫలితాలను ఇచ్చింది. చిత్తశుద్ధి, నిబద్ధత, చెప్పింది చేసే సామర్థ్యం ఉన్న ఓ ప్రభుత్వం ఏమి చేయగలదో భారతదేశ ప్రజలు కళ్లారా చూశారు. అందుకే ప్రజలు మా నుంచి ఇంకా ఆశిస్తున్నారు. ఈ కారణంగానే దేశంలోని మూలమూలలా అన్ని వర్గాల ప్రజలు అబ్ కీ బార్... 400 పార్ (ఈసారి 400 సీట్లు) అని ముక్తకంఠంతో నినదిస్తున్నారు.

**వీళ్లింకా మారలేదు**

మన ప్రతిపక్షం ఇప్పటికీ అరాచకత్వాన్నే నమ్ముకుంది. వాళ్ల దగ్గర పోరాడేందుకు తగిన అంశాలే లేవు. వారు చేయగలిగిందల్లా మనల్ని తిట్టడం, ఓటు బ్యాంకు రాజకీయాలు చేయడం. వారి కుటుంబ రాజకీయాలు, సమాజాన్ని విచ్ఛిన్నం చేసే ప్రయత్నాలు ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదు. వారి అవినీతి చిట్టా కూడా ఘనంగానే ఉంది. అలాంటి నాయకత్వాన్ని ప్రజలు కోరుకోవడం లేదు. మేం ఈ ఎన్నికల్లో గెలిచి మూడోసారి ప్రభుత్వం ఏర్పాటు చేశాక చేయాల్సిన పని చాలా ఉంది. ఈ పదేళ్ల కాలం అంతా గతంలో 70 ఏళ్ల పాలించిన వారి డొల్లలను పూడ్చడానికే సరిపోయింది. ముఖ్యంగా, భారత్ ఆత్మ నిర్భరత సాధిస్తుందన్న ఆత్మవిశ్వాసాన్ని ప్రజల్లో నెలకొల్పాల్సిన అవసరం ఉంది. ఈ స్ఫూర్తి ఆధారంగానే అభివృద్ధి చేస్తాం.

**మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగడమే లక్ష్యం**

దారిద్ర్యం, అవినీతిపై పోరాటాన్ని మరింత వేగవంతం చేస్తాం. సామాజిక న్యాయానికి మరింత ప్రాముఖ్యతనిస్తాం. ఇక మా లక్ష్యం భారత్ ను ప్రపంచంలోనే మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలపడమే. యువత కలలను సాకారం చేసేందుకు మరింతగా పాటుపడతాం. మరో వెయ్యేళ్ల పాటు భారత్ ఘనంగా వెలిగిపోతుందన్న దివ్యమైన దృశ్యాన్ని నేను స్పష్టంగా చూడగలుగుతున్నాను. రానున్న ఐదేళ్లలో ఈ దిశగా సమష్టి కృషితో భారతదేశ సర్వతోముఖాభివృద్ధికి అవసరమైన రోడ్ మ్యాప్‌ను రూపొందించడం మా ముందున్న కర్తవ్యం.

**అదే నా బలం**

ప్రజల ఆశీస్సులే నాకు బలం. ముఖ్యంగా పేదలు, రైతులు, యువత, నారీ శక్తి అందించే దీవెనల ద్వారా నాకు శక్తి లభిస్తుంది. నేను కూడా మోదీ కుటుంబ సభ్యుడ్నే అని ప్రజలు చెబుతుంటే నాలో ఆనందం తాండవిస్తుంది. అంతేకాదు, వికసిత భారత్ ను నిర్మించడానికి మరింత గట్టిగా కృషి చేసేలా నాకు ఉత్సాహాన్ని అందిస్తుంది. మనం అనుకున్నది సాధించే శకం ఇది. మనందరం కలిసికట్టుగా లక్ష్యాన్ని అందుకుందాం" అని పిలుపునిచ్చారు.

# కుటుంబ సమేతంగా చూసే చిత్రం

## ఓమ్ భీమ్ బుష్



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): వీ సెల్యులాయిడ్ బ్యానర్ పై శ్రీ విష్ణు, ప్రియదర్శి, రాహుల్ రామకృష్ణ హీరోలుగా ప్రధాన పాత్రల్లో నటించిన శ్రీహర్ష కొనుగంటి దర్శకత్వంలో రూపొందిన 'ఓమ్ భీమ్ బుష్' చిత్రం బృందం శనివారం విశాఖలో సందడి చేసింది. ఈ సమావేశం సునీల్ బులుసు ఆధ్వర్యంలో జరిగింది.

చిత్ర ప్రమోషన్‌లో భాగంగా విశాఖ నగరంలోని ఒక హోటల్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హీరో శ్రీవిష్ణు మాట్లాడుతూ, ఈ చిత్రం మార్చి 22న విడుదల అవుతుంది అన్నారు. సామజ వరగమన సినిమా ఉత్తరాంధ్రలో అత్యధిక కలెక్షన్లను వసూలు చేసింది అని పేర్కొన్నారు. ఆ చిత్రంతో పోలిస్తే ఈ సినిమా ట్రిబుల్ ఎంటర్టైనర్ అవుతుంది అన్నారు. ఇది కుటుంబ సమేతంగా, ఇంకా యూత్ చూసే చిత్రం అన్నారు. మోడర్న్ మాంత్రికులు అయిన

ముగ్గురు స్నేహితులు కథ ఇది అని వివరించారు.

ఈ సినిమాలో తొమ్మిది పాటలు వుంటాయి, సన్నీ సంగీతం బాగా వచ్చింది. ఈ సినిమాలో ఆరుగురు హీరోయిన్లు వున్నారు అని తెలిపారు. లాజిక్ లేకుండా ఓన్లీ మ్యాజిక్ ట్యాగ్ లైన్ పేరిట వినోదం 200 శాతం గ్యారంటీ అన్నారు.

దర్శకుడు శ్రీహర్ష కొనుగంటి ఈ చిత్రాన్ని ఆద్యంతం ఆసక్తికరంగా తెర కెక్కించారు అన్నారు. నటుడు రామ కృష్ణ మాట్లాడుతూ, తాను నటించిన హుషారు సినిమా కడుపు నొప్పి అయితే, ఇది తల నొప్పి సినిమా అని చమత్కరించారు.

# జీవీపీ స్నాతకోత్సవం



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖపట్నంలోని గాయత్రీ విద్యా పరిషత్ కళాశాల స్నాతకోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది.

అండర్ గ్రాడ్యుయేట్ మరియు పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థుల కోసం 11వ మరియు 12వ స్నాతకోత్సవం 16 మార్చి 2024న రుషికొండ ప్రాంతంలోని ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంలోని గాయత్రి విద్యా పరిషత్ కళాశాల సెంట్రల్ ఆడిటోరియంలో జరిగింది.

ఉదయ్ పూర్ణిమ ప్రార్థనా గీతంతో ప్రారంభమైన కాన్వకేషన్ కార్యక్రమం కౌన్సిల్ చైర్మన్, సెక్రటరీ, రీసెర్చ్ డిపార్ట్‌మెంట్ డైరెక్టర్, జాయింట్ సెక్రటరీ, కాలేజీ ప్రిన్సిపాల్, ముఖ్య అతిథి, పోస్ట్ గ్రాడ్యుయేట్ డైరెక్టర్లు, గౌరవ సభ్యులు ప్రత్యేక హాలులో ఆడిటోరియంలోకి ప్రవేశించారు.

ఈ స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా ఆంధ్రా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య పివిజిడి. ప్రసాద్ రెడ్డి విచ్చేశారు. కార్యక్రమానికి ఆచార్య పి.ఎస్.రావు అధ్యక్షత వహించారు. గాయత్రీ విద్యా పరిషత్ వైస్ ప్రెసిడెంట్ దక్షిణామూర్తి మరియు సెక్రటరీ ఆచార్య సోమరాజు ముఖ్యఅతిథికి స్వాగతం పలికి గాయత్రీ విద్యా పరిషత్ మరియు దాని శాఖల ఆవిర్భావం, వాటి అభివృద్ధి మరియు దానికి సహకరించిన మహనీయుల వివరాలను అందించారు. అవును, గాయత్రీ విద్యా పరిషత్ కళాశాల ప్రిన్సిపాల్ కళాశాల కార్యకలాపాలను రజనీ సవివరంగా తెలియజేశారు. ముఖ్య అతిథిని ఎంబీఏ విభాగాధిపతి ఆచార్య కె.యాస్ పరిచయం చేశారు. బోస్ ఇచ్చారు

ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆంధ్రా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రసాద్‌రెడ్డి తన ప్రకటనలో విద్యార్థులే దేశ భవిష్యత్తు అన్నారు. మన దేశం భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక. విద్యార్థులందరూ వివిధ దేశాల్లో తన గౌరవాన్ని, ప్రాముఖ్యతను ప్రచురించి దేశం గర్వించేలా చేయాలని, ఈ రోజు ప్రపంచం మొత్తం అనేక సవాళ్లను ఎదుర్కొంటోందని, భారతీయ విద్యావ్యవస్థ ప్రాచీన కాలం నుంచి వాసుదేవ్ కుటుంబ తత్వశాస్త్రంపై దృష్టి సారించిందన్నారు. కాబట్టి, ప్రపంచానికి కొత్త దిశను అందించడమే కాకుండా మొత్తం మానవాళికి సంక్షేమాన్ని అందించే విలువలతో ఆధునిక విజ్ఞానాన్ని సమగ్రపరిచే విద్యా వ్యవస్థను అభివృద్ధి చేయడం మనందరి నైతిక కర్తవ్యం. కళాశాల రీసెర్చ్ డైరెక్టర్, ఆచార్య పివి శర్మజీ గాయత్రీ విద్యా పరిషత్ గ్రాడ్యుయేట్ విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు, "మేము మా రోజువారీ జీవితంలో మా మార్గదర్శకంగా సత్య ధర్మాన్ని అనుసరిస్తాము, మేము మా విధులను బాధ్యతాయుతంగా నిర్వహిస్తాము మరియు మా వృత్తి యొక్క పవిత్రతను మరియు గౌరవాన్ని కాపాడు కుంటాము. "రక్షిస్తుంది". 2018-2021లో మొత్తం 263 మంది పోస్ట్ గ్రాడ్యుయేట్, 875 మంది గ్రాడ్యుయేట్ విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని 2019-2022లో మొత్తం 901 మంది గ్రాడ్యుయేట్లు, 305 మంది పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు మొత్తం 2344 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని పరీక్షల నియంత్రణాధికారి ఆచార్య మురళీ సోమేశ్వర్ రావు తెలిపారు. ఈ కాన్వొకేషన్‌లో నిన్న 2344 మంది విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశామని, ముఖ్యఅతిథి విద్యార్థులకు ఉత్తమ మెరిట్ మెడల్స్ (10 బంగారు పతకాలు) అందజేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థుల జాబితా ఆచార్య I.S. పల్లవి, గ్రాడ్యుయేట్ విద్యార్థుల జాబితాను ఆచార్య ఆనంద్ అయ్యగారి అందించారు. అకడమిక్ ఎఫిషియెన్సీ డీన్, గాయత్రి విద్యా పరిషత్ ఇంజినీరింగ్ కోర్సుల కో-డైరెక్టర్ ఆచార్య పి.వినయ్ అంకితం చేశారు. ఆచార్య పివి శర్మ, కామేశ్వర్ రావు, ఆచార్య పి రాజ్ గణపతి, ఆచార్య కృష్ణ కుమార్, గౌరవనీయులైన ఆచార్యులు, వక్తలు, ఆచార్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పత్రికా, మీడియా వారు పాల్గొని విజయవంతం చేసారు.

Sugar Free Fitearly | నడివయస్కులకు దివ్య శక్తి ఫిట్ ఎర్లీ | थकावट से सत्वर उपसमन फिट एर्ली

వివిధ వృత్తి, ఉద్యోగాలలో అలసటకు లోనై నీరసించి పోతున్నారా?

మందులు మింగలేక, చక్కెరతో కూడిన ఎనర్జీ బూస్టర్లు సేవించలేకపోతున్నారా?

దిగులు చెందకండి.

"ఫిట్ ఎర్లీ" మిమ్మల్ని నిరంతరం శక్తివంతం గాను, ఉత్సాహవంతంగాను ఉంచుతుంది.

సోయప్రోటీన్, వే ప్రోటీన్, బ్రాహ్మి, హరితకి, సీ భక్తారన్, శొంఠి, తులసి, అశ్వగంధ

తదితర హిమాలయముల నుండి సేకరించిన విశిష్ట వన మూలిక సమ్మిళితమైన "ఫిట్ ఎర్లీ" విశిష్టానుభవం గల పరిశోధకులచే రూపొందించబడింది. అంతేకాక ప్రఖ్యాత వైద్యరంగ పరిశోధన శాలలో అన్ని విధములుగా పరీక్షించబడి సంతృప్తి కంమైన ఫలితాలను ప్రకటించుకోబడిన ఉపాహారం



ఆంధ్రప్రదేశ్‌లో డీలర్‌షిప్ వివరాలకు సంప్రదించండి
ఎస్.వీరభద్రరావు : సెల్: 8247526179
ఈ-మెయిల్: surampudi43@gmail.com

HERBINDO LABS PRIVATE LIMITED ® HEALTH AND HAPPINESS

Compli

HERBINDO LABS PVT LTD.
2-2-642/1/1/1A, Sadguru Krupa,
Street No 16,
Amberpet, Hyderabad - 500013,
Telangana, India
E-Mail: herbindolabs@gmail.com
Mob: +91 9704885252
GSTN: 36AAECH6684G1ZA
CIN: U24100TG2018PTC127052

# విద్యారంగ పునరుజ్జీవం కోసం ఏబీవీపీ ఆధ్వర్యంలో విద్యార్థి మేనిఫెస్టో విడుదల



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఆధ్వర్యంలో పాడేరు డిగ్రీ కళాశాల వద్ద విద్యారంగ పునరుజ్జీవం కోసం విద్యార్థి మేనిపెస్టో కరపత్రాలను శనివారం పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు విభాగం అధ్యాపకురాలు అనురాధ, హిస్టరీ విభాగం అధ్యాపకురాలు విజయలక్ష్మి, అధ్యాపకులు అప్పలనాయుడు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు అంగనైని ఆనంద్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ నూతనంగా ఏర్పడి దశాబ్ద కాలం అయింది. కొత్తగా ఏర్పడిన రాష్ట్రంలో విద్యార్థి, యువత ఆంక్షలను తీర్చడంలో ప్రభుత్వాలు అత్యంత ఘోరంగా విఫలం చెందాయి. రాష్ట్ర దిశ దశను నిర్ణహించే విద్యా రంగం పరిస్థితి గతంలో ఎప్పుడు లేనంతగా అదొగతి పాలుకావడం అత్యంత బాధాకరం. ప్రాథమిక విద్య నుండి ఉన్నంత విద్య వరకు ఎక్కడ చూసిన సమస్యలే వేల సంఖ్యలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ నియామకాలు భర్తీ చేయకపోగా,10 వేలకు పైగా పాఠశాలలను మూసివేసి 6 లక్షల మంది విద్యార్థులకు ప్రభుత్వ బడులకు దూరం చేసిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కుతుందని యూనివర్సిటీ నిధుల్ని ప్రభుత్వ ఖాతాలో మల్లించడం, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించకపోవడం, జాబ్ క్యాలెండర్ ఊసే లేకపోవడం, గిరిజన విద్యార్థులు అనారోగ్యంతో మృతి చెందుతున్న విద్యార్థులపై విచారణ చెప్పటక పోవడం, ఇలా అనేక సమస్యలు ఆంధ్రప్రదేశ్ విద్యా రంగాని పట్టి పిడిస్తున్న ఈ దుర్భర పరిస్థితులు విద్యార్థులను, యువతను భయందోళన లోకి నెట్టేస్తున్నాయి మన రాష్ట్రంలో శాసనసభ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో రాజకీయ పార్టీలు గ్యారెంటీలు, నవరత్నాలు తమ మేని పేస్టోలను వస్తున్నాయి. కానీ విద్యారంగం కొరకు విద్యార్థి, యువత, ఉద్యోగ కల్పన కొరకు ఏ విధమైన భరోసా లేకపోవడం విద్యార్థి, యువత పట్ల ప్రస్తుత రాజకీయ పార్టీలకు ఉన్న చిత్తశుద్ధిని ఈ మేనిపేస్టో ద్వారా రాజకీయ తెలియ్యజేస్తున్నామని అంగనైని ఆనంద్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ జిల్లా కన్వీనర్ పూజారి ఉపేంద్ర, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాటిబోయి సూర్యా రావు, పాడేరు భాగ్ కన్వీనర్ సీదరి వంశీకృష్ణ, డిగ్రీ కళాశాల అధ్యక్షులు జి. జయకుమార్, స్టూడెంట్ ఫర్ సేవ కన్వీనర్ పూజారి చందు, విద్యార్థి పరిషత్ కార్యకర్తలు శ్రీను, కృష్ణ, చరణ్ పాల్గొన్నారు.

# ఎన్నికల విధుల్లో సెక్టోరల్ అధికారుల బాధ్యత విస్తృతమైనది



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సాధారణ ఎన్నికలు 2024కు సంబంధించి కేంద్ర ప్రభుత్వ సంస్థల మానవ వనరుల వినియోగంపై వివిధ కేంద్ర సంస్థల అధికారులతో జిల్లా కలెక్టర్ డా॥ ఏ. మల్లికార్జున శనివారం ఉదయం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జీవీఎంసీ కమిషనర్ సాయి కాంత్ వర్మతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విభాగాల నుంచి వివిధ కేటగిరీలో అధికారులు ఎన్నికల విధుల్లో పాల్గొంటున్నందున జాగ్రత్తగా విధులు నిర్వహించాలని అన్నారు. ఉద్యోగులు ఎవరు ఎన్నికల ప్రచార కార్యక్రమాలలో ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని పాల్గొనరాదని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సంస్థల యొక్క అతిథి గృహాలను రాజకీయ నాయకులకు, కార్యక్రమాలకు కేటాయించరాదని అన్నారు. ఈవీఎంల నిర్వహణ మొదలగు వాటికి సంబంధించి పిఓ, ఏపిఓ, ఓపిఓ, మైక్రో అబ్జర్వర్లకు శిక్షణ ఇవ్వటం జరుగుతుందని అన్నారు. మొదట మరియు రెండవ ర్యాండోమైజేషన్ ప్రక్రియ తర్వాత ఉద్యోగులకు తమ పోలింగ్ స్టేషన్ వివరాలు తమతో పాటు ఉండే సిబ్బంది వివరాలు తెలియజేయడం జరుగుతుందని అన్నారు. అన్ని అంశాలలో క్షుణ్ణంగా అవగాహన కలిగి ఉండాలని సెక్టోరల్ అధికారులు ఈవీఎంలు వివిధ పోలింగ్ స్టేషన్లకు సంబంధించిన పూర్తి పరిజ్ఞానాన్ని కలిగి ఉండాలని పేర్కొన్నారు. ప్రతి చిన్న అంశం కూడా వదిలి పెట్టకుండా ఎన్నికల ప్రవర్తన నియమావళ్ని అనుసరించి అధికారులు నడుచుకోవాలని పేర్కొన్నారు. ఎన్నికల విధుల నిర్వహణకు కేటాయించిన సిబ్బంది ప్రతి ఒక్కరూ ప్రభుత్వం నిర్వహించే ప్రతి శిక్షణ మరియు అన్ని కార్యక్రమాలకు తప్పకుండా హాజరు కావాలని అన్నారు. ఎటువంటి మినహాయింపులు లేవని పేర్కొన్నారు. జీవీఎంసీ కమిషనర్ సాయి కాంత్ వర్మ మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూల్ ప్రకటన తర్వాత మోడల్ కోడ్ ఆఫ్ కాంటాక్ట్ (ఎన్నికల ప్రవర్తన నియమావళి) అమల్లోకి వస్తుందని దానిలో భాగంగా ప్రతి సంస్థ తమ కార్యాలయ ఆవరణలో రాజకీయ నాయకులకు సంబంధించిన ఫొటోలు, బ్యానర్లు, పోస్టర్లు, హోర్డింగ్స్ ఎటువంటివి ఉన్న తక్షణమే తొలగించ వలసి ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు ఎవరు కూడా రాజకీయ పార్టీల ప్రచారంలో పాల్గొనరాదని అన్నారు.

ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కే మోహన్ కుమార్ ఎన్నికల సిబ్బంది వివిధ సంస్థల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నాలుగో రోజూ విజయవంతంగా డయల్ యువర్ కలెక్టర్

## 13మంది నుంచి ఫోన్లు స్వీకరించిన జిల్లా కలెక్టర్ డా॥ ఎ. మల్లిఖార్జున



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మార్చి 13వ తేదీ నుంచి జిల్లా కలెక్టరేట్లో నిర్వహిస్తున్న డయల్ యువర్ కలెక్టర్ - ఓటర్స్ హెల్ప్ లైన్ కార్యక్రమం నాలుగో రోజు కూడా విజయవంతంగా సాగింది. శనివారం ఎన్.ఐ.సి. హాలు నుంచి నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా॥ ఎ. మల్లిఖార్జున పాల్గొని ప్రజల నుంచి ఫోన్ ఇన్ ద్వారా వినతులు స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి 13 మంది ఫోన్ చేసి వారి సమస్యలను విన్నవించుకున్నారు. ఓటరు చిరునామా మార్పు, కొత్త కార్డు పొందుట, ఇంటిపేరు సరిచేయుట, వయసు తప్పుగా నమోదవుట తదితర అంశాలపై పలువురు ఓటర్లు కలెక్టర్‌కు నివేదించగా ఆయన సావధానంగా విన్నారు. సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపడతామని, మరింత సమాచారం, సహకారం అందించేందుకు బీఎల్వోలను ఓటర్ల ఇంటికి పంపిస్తామని చెప్పారు. ప్రజల నుంచి వినతులకు సకాలంలో నాణ్యమైన పరిష్కారం చూపాలని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్, కలెక్టరేట్ ఏవో బీఎస్ దేవ్ ప్రసాద్, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

# శ్రీ పడమటమ్మ అమ్మవారిని దర్శించుకున్న రత్నాకర్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** చిన భీమవరం గ్రామ ప్రజల ఆరాధ్య దేవత శ్రీ పడమటమ్మ తల్లి అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాల సందర్భంగా ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు విశాఖ జిల్లా తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు దాడి రత్నాకర్ శనివారం చిన భీమవరంలో అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ మేరకు ఆలయం కమిటీ సభ్యులు దాడి రత్నాకర్‌ని సాదరంగా ఆహ్వానించి శాలువతో ఘనంగా సత్కరించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. దాడి రత్నాకర్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో ఉదయం నుంచి గణపతి పూజ, పుణ్యాహవాచకం, పంచగవ్య ప్రాశన, గర్తన్యాసనం, రత్నన్యాసం, ధేను, దర్పణ దర్శనం, నీరాజన మంత్ర పుష్పం, సర్వ దర్శనం తదితర పూజాధికాలు నిర్వహించారు. ఆలయంలో శ్రీ పడమటమ్మ అమ్మవారితోపాటు లలితా దేవి, పోతురాజు బాబు విగ్రహాలను ప్రతిష్ఠించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద భారీ అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ ప్రాంతంలోని భక్తులు భారీగా హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త, కమిటీ ఛైర్మన్ వెలంకాయల అప్పలనాయుడు, వైస్ చైర్మన్ గొంతిన సాంబమూర్తి, కార్యదర్శి వెలంకాయల శివ సత్యనారాయణ, సభ్యులు వెలంకాయల గోవిందనాయుడు, కాళ్లపురెడ్డి సత్యారావు, పిల్లా శ్రీనివాస రావు, వెలంకాయల రమణ, మేడిశెట్టి నాగేష్, మండపాక సత్యారావు తదితరులు పాల్గొన్నారు.

# 'చెప్పిందే చెప్పే చెత్త రికార్డు మీది': పాక్‌ను ఎండగట్టిన భారత్




అంతర్జాతీయ వేదికగా దాయాది దేశం పాకిస్థాన్ తీరును భారత్ ఎండగట్టింది. చెప్పిందే చెప్పే చెత్త రికార్డు ఆ దేశం సొంతమని విసుగు ప్రదర్శించింది. ఐరాస జనరల్ అసెంబ్లీ (UNGA)లో అయోధ్య రామాలయం, సీఏఏ గురించి ఆ దేశ రాయబారి లేవనెత్తిన నేపథ్యంలో ఈ స్పందన వచ్చింది.

యూఎన్‌జీఏలో జరిగిన ప్లీనరీ సమావేశంలో పాకిస్థాన్ అంబాసిడర్ మునిర్ అక్రమ్ మాట్లాడుతూ అయోధ్యలో రామమందిర ప్రాణప్రతిష్ఠ, ఇటీవల అమల్లోకి వచ్చిన పౌరసత్వ సవరణ చట్టం(సీఏఏ) గురించి ప్రస్తావించారు. దీనిపై ఐరాసలో భారత శాశ్వత ప్రతినిధి రుచిరా కాంబోజ్ స్పందించారు. "నా దేశానికి సంబంధించిన విషయాలపై ఈ ప్రతినిధి బృందం సంకుచిత, తప్పుదోవ పట్టించే దృక్పథాన్ని కలిగిఉండటం దురదృష్టకరం. అలాగే ఈ జనరల్ అసెంబ్లీ అంతర్జాతీయస్థాయి కలిగిన లోతైన అంశాల గురించి పరిగణిస్తుంటే మీ దగ్గర నుంచి భిన్నమైన వైఖరి కనిపిస్తోంది. ఎప్పుడూ చెప్పిందే చెప్పే చెత్త రికార్డు కలిగిన ఆ దేశ ప్రతినిధి బృందం.. ప్రపంచం పురోగమిస్తోన్న తరుణంలో స్తబ్ధుగా ఉండటం విచారకరం' అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

ఈ ఏడాది జనవరిలో అయోధ్యలో రామాలయ ప్రారంభోత్సవం జరిగింది. మరోవైపు రెండురోజుల క్రితం సీఏఏ విధివిధానాలపై కేంద్రం నోటిఫికేషన్ విడుదల చేసింది. పాకిస్థాన్, బంగ్లాదేశ్, అఫ్గానిస్థాన్‌ల నుంచి వలస వచ్చిన ముస్లిమేతర శరణార్థుల వద్ద తగిన పత్రాలు లేకపోయినా వారికి సత్వరం మన పౌరసత్వాన్ని ఇచ్చేందుకు వీలుగా కేంద్రం సీఏఏ-2019ను తీసుకొచ్చిన విషయం తెలిసిందే. ఇదిలా ఉంటే కొద్దిరోజుల క్రితం కూడా ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల మండలిలో జమ్మూకశ్మీర్ అంశాన్ని లేవనెత్తిన దాయాదికి మనదేశం గట్టిగా బుద్ధి చెప్పింది. ఉగ్ర దాడులతో పారిన రక్తంతో వారి చేతులు తడిసిపోయాయని న్యూదిల్లీ మండిపడింది. తమ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకునే హక్కు వారికి లేదని మరోసారి గట్టిగా హెచ్చరించిన సంగతి తెలిసిందే.

# పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ



**రాంబిల్లి, (విశాఖ సమాచారమ్):** మండలం కొత్తపట్నం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు 18వ తేదీ నుండి జరుగబోయే పదవ తరగతి పరీక్షలకు అవసరమైన సామాగ్రిని శనివారం కొత్తపట్నం జనసేన పార్టీ నాయకులు గబ్బర్ సింగ్ ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్, యలమంచిలి నియోజకవర్గం ఇంచార్జ్ సుందరపు విజయ్ కుమార్‌ల స్ఫూర్తితో నేటి యువతే రేపటి భవిత అనే ఉద్దేశంతో గ్రామానికి చెందిన విద్యార్థులను తమకు తోచిన విధంగా ప్రోత్సహించాలని ముందుకు రావడం జరిగిందని గబ్బర్ సింగ్ తెలిపారు.

ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామానికి సంబంధించిన పెద్దలు పూర్వ విద్యార్థులు అంతా కలిసి పాఠశాల అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని మాకు మరింత ప్రోత్సాహం అందించినట్లయితే ఈ గ్రామాన్ని రాష్ట్రంలోనే ఒక ఉన్నతమైన పాఠశాలగా తీర్చుదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు భారతి, నాగమణి, గ్రామ జనసేన నాయకులు బద్రి గంగరాజు, గణేష్, చిరంజీవి పాల్గొన్నారు.




VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Parawada : Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Araku : Cell: 94401 84106,
VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776, Yelamanchili : 9441356676